శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త

## జగనన్న ఆరోగ్య సురక్ష ద్వారా ఉచిత వైద్య సేవలు పొందండి మేయర్,కమిషనర్



**నెల్లూరు కార్పొరేషన్,అక్టోబర్28,ప్రభాతవార్త** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్దేశించిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని సచివాలయాల పరిధిలో పటిష్టంగా అమలు చేయాలని,ఉచిత వైద్య సేవలను ప్రజలంతా సద్వినియోగం చేసుకునేలా కార్యక్రమాలు అమలు చేయాలని నగరపాలక సంస్థ మేయర్ స్రవంతి,కమిషనర్ వికాస్‌మర్మత్‌లు కార్యదర్శులకు సూచించారు. నెల్లూరు కార్పొరేషన్ పరిధిలో కాపు వీధి, కంసాలివీధి,అల్లీపురం,బ్యాంక్ కాలనీ,కావేరీనగర్1,చంద్రమౌళి నగర్,మల్లికార్జునపురం,కనపర్తి పాడు, పి.సినాయుడు వీధి ప్రాంతాల్లో జగనన్న సురక్ష వైద్య శిబిరాలను శనివారం ఏర్పాటు చేశారు.స్థానిక వెంగళరావు నగర్2 ప్రాంతలో పట్టణ ఆరోగ్య కేంద్రం ద్వారా ఏర్పాటు చేసిన వైద్య శిబిరం, రిసెప్షన్ కౌంటర్,ల్యాబ్,మేయర్‌తో కలిసి కమిషనర్ పర్యవేక్షించారు.ఈ సందర్భంగా మేయర్,కమీషనర్లు మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమ అమలును అన్ని సచివాలయాల్లో ప్రణాళికాబద్ధంగా నిర్వహించాలని,జగనన్న ఆరోగ్య సురక్ష పథకం వైద్య సదుపాయాలు అవసరమైన అందరికి చేరువయ్యేలా సచివాలయ హెల్త్ సెక్రటరీలు కృషి చేయాలని సూచించారు.వైద్య శిబిరాల్లో పరీక్షలు,వైద్య సేవలు,ఉచితంగా మందులు అందజేస్తామని మేయర్,కమిషనర్ లు ప్రజలకు వివరించారు.ఈ కార్యక్రమంలో విజయడైరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి,స్థానిక కార్పొరేటర్లు,ప్రజా ప్రతినిధులు,నగరపాలక సంసధ అదనపు కమిషనర్ శర్మద,ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ వెంకటరమణ,డాక్టర్ జిజియాబాయి,మెడికల్ అధికారులు,టి.పి.ఆర్.ఓ ప్రసాద్,హెల్త్ సెక్రటరీలు,సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## జడ్ పీలో మహర్షి వాల్మీకి జయంతి వేడుకలు



**నెల్లూరు అర్బన్,అక్టోబర్28,ప్రభాతవార్త** జిల్లా పరిషత్ కార్యాలయంలో మహర్షి వాల్మీకి జయంతి సందర్భంగా జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించడం జరిగింది.ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ ఒక బోయ కులములో పుట్టిన వ్యక్తి మహర్షులచే కులములో పుట్టిన వ్యక్తి మహర్షులచే జ్ఞానముపొంది,మహాకవిగా మారి ఆయన రామాయణం రచించారు.వారి బాటలో మనమందరం నడిచి,తెలియని విషయాలను కుణ్ణంగా తెలుసుకుని,ప్రతిభావంతులుగా మారాల్సిన అవసరం ఎంతైనా ఉంది.కావున ప్రతిఒక్కరూ ఇప్పటి పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకొని,రాబోవు కాలంలో అందరికి ఆదర్శంగా నిలవాలని కోరుకుంటూ వాల్మీకి జయంతి ప్రతి సంవత్సరం ఆశ్వీజ పౌర్ణమి నాడు మనమందరం ఆనవాయితీగా జరుపుకొంటాము.ఈ జయంతి సందర్భంలో మీ అందరితో కలిసి జరుపుకోవడం చాలా ఆనందంగా ఉందని కోరుకుంటున్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ సి.ఈ.ఓ కార్యాలయ పరిపాలనా అధికారులు,సిబ్బంది పాల్గొనడం జరిగింది.

## అక్రమ తెల్లరాయి తవ్వకాలు నిర్వహిస్తే చర్యలు



**సైదాపురం, అక్టోబరు 28, ప్రభాతవార్త** మండలంలో ఉన్న ప్రభుత్వ భూముల్లో ఎటువంటి అనుమతులు లేకుండా యంత్రాల సహాయంతో ఖనిజ సంపద తవ్వకాలు నిర్వహిస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని సైదాపురం ఎస్సై చల్లా వాసు హెచ్చరించారు. మండల పరిధిలోని ఆర్‌వైజిపాలెం గ్రామంలో ఉన్న చెరువు ప్రాంతంలో అక్రమ తెల్లరాయి తవ్వకాలు నిర్వహిస్తున్న వాహనాలపై శనివారం ఆయన సిబ్బందితో కలిసి దాడులు నిర్వహించి రెండు ఇటాచి మిషన్‌లను స్వాధీనం చేసుకున్నారు. ఈసందర్భంగా ఎస్సై చల్లా వాసు మాట్లాడుతూ గ్రామాల్లో ఉన్న ప్రభుత్వ పట్టా భూముల్లో ఎటువంటి అనుమతులు లేకుండా ఎవరైనా తెల్లరాయి తవ్వకాలు నిర్వహిస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. ఆర్‌వైజి పాలెం గ్రామం సమీపంలో ఉన్న చెరువు ప్రాంతంలో కొందరు వ్యక్తులు యంత్రాల సహాయంతో తెల్లరాయి తవ్వకాలు నిర్వహిస్తున్న సమాచారం రావడంతో తన సిబ్బందితో కలిసి దాడులు నిర్వహించి ఒక జేసీబీ 205, ఒక ఇటాచి మిషన్‌లను స్వాధీనం చేసుకోవడం జరుగుతుందని ఆయన తెలిపారు. దీంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## మహోన్నత విలువలకు స్ఫూర్తి వాల్మీకి



**నెల్లూరు క్రైమ్, అక్టోబర్28, ప్రభాతవార్త** నగరంలోని జిల్లా పోలీసు కార్యాలయంలో రామాయణ గాథ సృష్టికర్త వాల్మీకి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించిన ఎస్పీ తిరుమలేశ్వర్‌రెడ్డి. ఇతర పోలీసు అధి కారులు, సిబ్బంది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రామాయణం స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ మానవతా విలువలను పెంపొందిం చుకోవాలని తెలిపారు. రామాయణంను రచిం చిన గొప్ప వ్యక్తి వాల్మీకి. ఉన్నతమైన ఆదర్శ భావాలను బోధించే మధుర కావ్యం రామా యణం, గుణాలే ప్రధానం. కులమతాలు కాదని పేర్కొన్నారు. రామాయణ కర్త వాల్మీకి స్వగుణ ధర్మంతో మహర్షిగా రూపాంతరం చెందడమే గాక ఆది కవిగా ఎంతో గౌరవించబడి, సాంప్రదాయ రచయితగా కీర్తించబడ్డారని కొనియాడారు. ఆధునిక సమాజంలో మనం ఉపయోగించే ప్రసార కౌశలాలు, కార్యనిర్వహణ కౌశలాలు, ప్రశాసనం, నగర, గ్రామీణ నిర్మాణ యోజన, సార్థకమైన వ్యూహరచనా నిర్మాణం, అంతరిక రక్షణా పద్ధతి, యుద్ధ వ్యూహరచన మొదలైన వాటికి రామాయణ రచన నిధి వంటిదని, ఇంత విలువైన సత్యాలను చెప్పి, ఇంతటి మహత్తర కావ్యాన్ని అందించిన కవి శ్రీ వాల్మీకి మహర్షి అడుగుజాడల్లో అందరూ నడవాలని సూచించారు. వాల్మీకి జయంతి సందర్భంగా వారు ప్రబోధించిన ఆశయాలను, పవిత్రమైన ఆలోచనలను ప్రతి ఒక్కరూ గుర్తు చేసుకోవాలని తెలిపారు. జిల్లా పోలీసు అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రామనామ సంకీర్తనతో మారు గ్రామోగిన పురవీధులు

**కలువాయి అక్టోబర్ 28 ప్రభాతవార్త** శ్రీరామ జైరామ జైజై రామ అంటు రామనామ సంకీర్తనతో గ్రామ వీధులలో నగర సంకీర్తన నిర్వహిస్తు భజనలతో మారు మ్రోగింది.వాల్మీకి జయంతిని పురస్కరించుకొని శనివారం స్దానిక వాల్మీకి రామాలయం నందు నిర్వాహకులు గుజ్జుల వెంకటేశ్వర్లు భక్త మండలి ఆద్వర్యంలో విశేష పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామంలో భక్తులు భవానీ స్వాములు నిర్వహించిన నగర సంకీర్తనలో పాల్గోని పూజా కార్యక్రమాలు నిర్వహించారు.మధ్యాహ్నం దేవస్దానం నందు అన్న ప్రసాద వితరణ నిర్వహించారు. వాల్మీకి రామయాణం రచించిన చరిత్రను ఆలయ నిర్వాహకలు భక్తులకు తెలియపరిచారు.ఈకార్యక్రమంలో భక్తులు ఆలయ నిర్వాహకులు పాల్గోన్నారు.

## వైభవంగా నృసింహుని నిత్య కళ్యాణం

పెంచలకోన(రాపూరు),**అక్టోబరు28ప్రభాతవార్త** ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచలకోనలోని శ్రీ పెనుశిల లక్ష్మీనరసింహ స్వామి వారి నిత్య కళ్యాణం శనివారం పెంచలకోనలో వైభవంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఉదయం స్వామి వారి మూలమూర్తికి అభిషేకం, గోదర్శనం,పూలాంగి సేవ నిర్వహించారు. మద్యాహ్నం స్వామి వారి ఆస్థాన మండపంలో స్వామి అమ్మవార్ల నిత్య కళ్యాణాన్నిఆలయ వేదపండితులు, వేదమంత్రాలతో శాస్త్రోక్తంగా నిర్వహించారు. పెద్ద ఎత్తున భక్తులు ఈకార్యక్రమంలో పాల్గోని స్వామి వారి కళ్యాణాన్ని తిలకించి తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. పెద్ద ఎత్తున వచ్చిన భక్తులకు కావలసిన బోజన,వసతి సౌకర్యాలను ఆలయ సిబ్బంది పర్యవేక్షించారు.

# రైతుల కల సాక్షాత్కరం చేసిన మంత్రి కాకాణీ



వెంకటాచలం,అక్టోబరు28ప్రభాతవార్త సుదీర్ఘ కాలంగా పెండింగ్‌లో వున్న తూర్పు చెరువు భూములు సాగు చేసుకుంటున్న రైతులకు శాశ్వతంగా యాజమాన్య హక్కులు కల్పిస్తూ శనివారం మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి చేతుల మీదుగా డికేటి పట్టాలను మంజూరు చేశారు. మండల పరిధిలోని గోలగమూడి గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు వ్యవసాయ శాఖా మంత్రి కాకాణీ గోవర్ధన్ రెడ్డి, జాయింట్ కలెక్టర్ కూర్మనాధ్‌తో కలిపి శంకు స్థాపనలు,ప్రారంభోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి కాకాణీ మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేని విధంగా అభివృద్ధి,సంక్షేమానికి పెద్ద పీట వేశామన్నారు. 2019 నుండి ఇప్పటి వరకు అనికేపల్లి గ్రామంలో రూన18.60కోట్లతో అభివృద్ధి పనులు పూర్తి చేశామన్నారు. గ్రామస్తులకు ఎప్పటినుండో పెండింగ్‌లో వున్న 253 మంది లబ్ధీదారులకు ఇళ్ల పట్టాలు అందించడం సంతోషంగా వుందన్నారు. అనికేపల్లి రహదారి నిర్మాణానికి రూ 3.80 కోట్లతో టెండర్లు పిలిచామని,త్వరలో పనలు ప్రారంబి స్తామన్నారు. ప్రజలు కోరుకున్న ప్రతి పనిని పూర్తి చేయడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నట్లు మంత్రి తెలిపారు. మహోన్నతమైన కార్యక్రమం జగనన్న ఆరోగ్య సురక్ష పేదవానికి సంపూర్ణ ఆరోగ్యం అందించాలన్న గొప్ప లక్ష్యంతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన రెడ్డి జగనన్న ఆరోగ్య సురక్షకు శ్రీకారం చుట్టడం జరిగిందాన్నరు. జగనన్న ఆరోగ్య సురక్ష ద్వారా పేదవాడు కార్పోరేట్ వైద్యంతో సమానంగా వైద్య సేవలు అందుకుంటున్నాడన్నాడు, ఇంటి వద్దకే నేరుగా ఆరోగ్య సేవలు తీసుకువచ్చిపేదవాని గుండెల్లో చిరస్థాయిగా జగన్‌మోహన్‌రెడ్డి నిలిచిపోయాడాన్నారు. దేశంలో ఎక్కడా లేని కార్యక్రమాలు ఆంధ్రప్రదేశ్‌లో అమలు అవుతున్నాయన్నారు. వాల్మీకి జయంతి సందర్భంగా ఆయన చిత్రపఠానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. గోలగమూడి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి వెంకయ్య స్వామిని దర్శించుకున్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు జిల్లా ఉపాధ్యక్షులు వెంకట శేషయ్య, కె.ప్రదీప్ కుమార్ రెడ్డి, రాజా నాయుడు,అధికారులు మత్యశాఖ జెడి నాగేశ్వర రావు, తహశిల్దార్ నరేష్, యంపీడీఓ,వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గోన్నారు.

# రక్తదానం ప్రాణదానంతో సమానం



నెల్లూరు క్రైమ్, అక్టోబర్ 28, ప్రభాతవార్త పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవ వారోత్సవాలను పురష్కరించుకుని నగరంలోని పోలీసు పరేడ్ గ్రౌండ్ నందు పోలీసు సిబ్బంది, వారి కుటుంబ సభ్యులకు ప్రముఖ వైద్య నిపుణులచే ఉచిత మెగా మెడికల్ క్యాంపును, రక్తదాన శిబిరాన్ని ప్రారంభించి, స్వయంగా రక్తదానం చేసిన జిల్లా ఎస్పీ తిరుమలేశ్వర్‌రెడ్డి. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ రక్తదానం ప్రాణ దానంతో సమానం అని, అన్ని దానాలలో చాలా ప్రధానమైనదని అన్నారు. రక్తదానం విషయంలో అపోహలు వద్దని, త్రి ఒక్కరూ రక్తదానం చేయడం వలన ఇతరులకు ప్రాణదాతలు అవుతారని తెలిపారు. రోడ్డు ప్రమాదాలు, ప్రాణాంతకమైన వ్యాధులు, ఇతర ఆపద సమయాలలో రక్తం దొరకక చాలా మంది మరణిస్తున్నారని, అటువంటి వారికి మనం రక్తం ఇస్తే వారికి మరో జన్మ ఇచ్చినట్లేనని, మానవ సేవే.. మాధవ సేవ అని అన్నారు. జిల్లా వ్యాప్తంగా సుమారు 500 యూనిట్ల రక్త సేకరించినట్లు అధికారులు తెలిపారు. నిస్వార్థంగా రక్తదానం చేయడానికి ముందుకు వచ్చిన పోలీసు సిబ్బంది, అధికారులకు, యువకులకు, స్టూడెంట్స్‌కి జిల్లా పోలీసు శాఖ తరుపున అందరికి ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలిపారు. ప్రజా క్షేత్రంలో నిత్యం ప్రజా సేవకే అంకితమైన పోలీసులు విధి నిర్వహణతో పాటు ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. పోలీసులు ఆరోగ్యంగా ఉంటేనే కుటుంబం, సమాజం బాగుం టుంది, మంచి ఆహారపు అలవాట్లు అలవర్చుకోవాలని తెలిపారు. పోలీసులు ప్రతినిత్యం విధి నిర్వహణలో 24గంటలు డ్యూటీ చేయడంలో ఆరోగ్యాన్ని అశ్రద్ధ చేయడం, నిర్లక్ష్యం చయడం వంటివి చేస్తుంటారు. వారందరికి ఈ మెగా మెడికల్ క్యాంపు ద్వారా హెల్త్ చెకప్ చేపించుకొని ఆరోగ్యాన్ని జాగ్రత్తగా కాపాడుకోవాలని సూచించారు. పోలీసు విధులు చాలా కష్టంతో కూడుకున్నవని, వారి డ్యూటీ సమయాలు కూడా చాలా భిన్నంగా ఉంటాయని, ఆహారం కూడా సమయానికి తీసుకోలేని పరిస్థితులు ఉంటాయని, సరైన అవగాహన లేకపోవడంతో కొందరు ఇబ్బందులకు గురవుతున్నారని, పోలీసులు ఆరోగ్యంగా ఉంటేనే కుటుంబం, సమాజం బాగుంటుందని పేర్కొన్నారు. ఈ వైద్య శిబిరంలో జనరల్ ఫిజిషియన్, లివర్, గ్యాస్ట్రో ఎంట్రాలజి, ట్రామా ఆర్థోప్లాస్టీ సర్జన్, ల్యాప్రోస్కోపిక్, ఎండోస్కోపిక్, గైనకాలజి, పల్మనాలజీ, ఈఎన్‌టీ, డయాబిటాలజిస్ట్, చిల్డ్రన్ స్పెషలిస్టు, కార్డియాలజి, న్యూరో సర్జరి, ఆర్థోపెడిక్స్, ఫిజిషియన్, డెంటల్ వంటి విభాగాలలో ప్రముఖ వైద్య నిపుణులచే పరీక్షలు నిర్వహణ, ఉచితంగా మందులు అందజేశారు. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సంస్థ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని, పీఎంపీ అసోసియేషన్ ఆధ్వర్యంలో వైద్య శిబిరానికి విచ్చేసిన ప్రతి డాక్టర్లకు, సిబ్బందికి జిల్లా ఎస్పీ ధన్యవాదాలు తెలిపారు. ఈ వైద్యశిబిరం జిల్లా ఎస్పీ ఆధ్వర్యంలో పీఎంపీ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు శాఖవరపు వేణుగోపాల్, సభ్యులు సహకారంతో నిర్వహించగా ఇందులో పోలీసు యూనిట్ హాస్పిటల్ డాక్టర్, ప్రైవేటు హాస్పిటల్ డాక్టర్స్, పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## పెండింగ్ పనులను సత్వరమే పూర్తి చేయండి



**నెల్లూరు రూరల్,అక్టోబర్28,ప్రభాతవార్త** మండల ప్రజాపరిషత్ సర్వసభ్య సమావేశం జరిగిం ది.ఈ సమావేశంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న జడ్పీ చైర్‌పర్సన్ ఆనం అరుణమ్మ మాట్లాడుతూ రూరల్ రూరల్ మండల అభివృద్ధికి మంజూరు చేసిన నిధులను ఉపయోగించుకుని ఆయా పనులను సకాలంలో పూర్తి చేయాలని అధికారులకు సూచించారు.ప్రభుత్వ సంక్షేమ ఫలాలు పేద,బడుగు,బలహీన వర్గాల వారికి చేరువయ్యేలాఅధికారులు కృషిచేయాలన్నారు.ఎంపీపీ,ఎంపీటీసీ,సర్పంచులు,వివిధశాఖలఅధికారులు పాల్గొన్నారు.

## చంద్రగ్రహణం సందర్బంగా కోన ఆలయం మూత




**పెంచలకోన(రాపూరు),అక్టోబరు28ప్రభాతవార్త** ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచలకోనలోని శ్రీ పెనుశిల లక్ష్మీ నరసింహ స్వామి వారి ఆలయాన్ని పాక్షిక చంద్రగ్రహణం సందర్భంగా శనివారం సాయంత్రం 5 గం టలకు మూసి వేశారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకస్వాములు మాట్లాడుతూ చంద్ర గ్రహణం సందర్భంగా ఆలయాన్ని మూసి వేయడం జరిగిందన్నారు. తిరిగి ఆదివారం ఉదయం స్వామి వారి ఆలయం తలుపులు తీసి స్వామి వారి ఆలయం,అమ్మవారి ఆలయం, అంజనేయ స్వామివారి ఆలయాలను శుద్ధి చేసిన అనంతరం భక్తులను, స్వామి అమ్మవార్ల దర్శనానికి అనుమతిస్తామని తెలిపారు.

## హారన్ కొడితే హత్యా ప్రయత్నం చేస్తారా

కావలి, అక్టోబరు 28 ప్రభాతవార్త హారన్ కొడితే హత్యా ప్రయత్నం చేస్తారా, వైసిపి పాలనలో హారన్‌లు కొట్టడం డ్రైవర్లకు హానికరంగా మారిందని, పులివెందుల సంస్కృతి రాష్ట్రం మొత్తం పాకిందని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర యాదవ్ తెలిపారు. కావలి ప్రాంతంలో బస్సు డ్రైవర్‌పై వైసిపి మూకల పైశాచిక దాడి ఘటన తనను ఎంతగానో కలిచివేసిందని ఆయన నేడొక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగస్తుడిని లక్ష్యంగా చేసుకుని వైసిపి మూకలు క్రూరంగా దాడికి పాల్పడటం బాధాకరమని తెలిపారు. బస్సు డ్రైవర్‌పై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నానని తెలిపారు. బస్సును వెంబడించి అడ్డుకోవడం, తీవ్రంగా కొట్టడమే కాకుండా చంపేస్తాం, ఎవడు వస్తాడో చూస్తాం, పాతి పెడతామని డ్రైవర్‌ని భయభ్రాంతులకు గురి చేయడం ఫ్యాక్షన్ సంస్కృతిని తలపిస్తుందని తెలిపారు. వైసిపి ప్రభుత్వ పాలనలో ప్రభుత్వ ఉద్యోగుల ప్రాణాలకు సైతం భద్రత లేదని తెలిపారు. హారన్ కొట్టిన పాపానికి డ్రైవర్‌ని హాస్పిటల్ పాలు చేశారన్నారు. కావలిలో ఇలాంటి సంఘటనలు మునుపెన్నడూ చూడలేదన్నారు. రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ ఆనవాళ్లు మచ్చుకు కనపించడం లేదన్నారు. పోలీసులు విధులు మానేసి నాలుగున్నరేళ్లు పూర్తి అయ్యాయని ఆయన దుయ్యబట్టారు. ప్రభుత్వానికి, పోలీసులకు ఏ మాత్రం చిత్తశుద్ధి వున్నా దాడికి తెగబడిన దుండగులపై హత్యా ప్రయత్నం కేసులు నమోదు చేసి కఠిన చర్యలు గైకొనాలని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర డిమాండ్ చేశారు.



## జెడ్పిలో జిల్లా అభివృద్ధి సమన్వయ పర్యవేక్షణ కమిటి(దిశ) సమావేశం




**నెల్లూరు అర్బన్,అక్టోబర్28,ప్రభాతవార్త** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా అమలౌవుతున్న సంక్షేమ,అభివృద్ధి కార్యక్రమాల ఫలాలు ప్రజలకు సమగ్రంగా అందేలా ప్రజాప్రతినిధులు,అధికారులు సమన్వయంతో కృషి చేయాలని నెల్లూరు పార్లమెంట్ సభ్యులు ఆదాల ప్రభాకర్‌రెడ్డి కోరారు.శనివారం మధ్యాహ్నం జిల్లాపరిషత్ సమావేశ మందిరంలో జిల్లా అభివృద్ధి సమన్వయ,పర్యవేక్షణ కమిటీ (దిశ) సమావేశం నెల్లూరు పార్లమెంట్ సభ్యులు ఆదాల ప్రభాకర్‌రెడ్డి అధ్యక్షతన జరిగింది.సమావేశంలో జిల్లా గ్రామీణాభివృద్ధి,వ్యవసాయ,హౌసింగ్,జిల్లా నీటి యాజమాన్య సంస్థ,స్త్రీ శివు సంక్షేమ శాఖ ,జాతీయ రహదారులు,రైల్వే శాఖల ద్వారా వివిధ కేంద్రప్రభుత్వ సంక్షేమ పథకాలు జిల్లాలో అమలు జరుగుతున్న తీరు,వాటి ప్రగతిని సమీక్షిం చింది.తొలుత చేపట్టిన జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ ద్వారా అమలు జరుగుతున్న దీన్ దయాళ్ అంతోదయ యోజన,దీన్ దయాళ్ ఉపాధ్యాయ గ్రామ్ కౌసల్ యోజనా,నేషనల్ సోషల్ అస్సిస్టెన్స్ ప్రోగ్రాం ద్వారా చేపడుతున్న కార్యక్రమాలను సమీక్షిస్తూ దీన్ దయాళ్ ఉపాధ్యాయ్‌గ్రామ్ కౌసల్ యోజనా,యువతకు స్వయం శక్తిగా ఎదిగేందుకు వారికి ఉపాధి అవకాశాలు మెరుగు పడేందుకు చేపడుతున్న నైపుణ్య శిక్షణా కార్యక్రమాలు పటిష్టంగా అమలు జరిగేలా చర్యలు చేపట్టాలని సూచించారు.వ్యవసాయ,ఉద్యానశాఖల ద్వారా అమలు జరుగుతున్న డాక్టర్ వైయస్‌ఆర్ ఫ్రీక్రాప్ ఇన్సూరెన్స్,పిఎం కిసాన్,యాం త్రీకరణ, కిసాన్ డ్రోన్ శిక్షణ,హెల్త్ సాయిల్ టెస్టింగ్ తదితర కార్యక్రమాలు సమర్ధవంతంగా అమలు చేస్తూ రైతులకు అవసరమైన సలహాలు,సూచనలు ఇస్తూ మంచి గిట్టుబాటు ధరలు అందేలా వ్యవసాయశాఖ అధికారులు కృషి చేయాలన్నారు.ముఖ్యంగా నెల్లూరు నగర పరిధిలోని చింతారెడ్డిపాలెం వద్ద జాతీయ రహదారివద్ద ఎక్కువ సంఖ్యలో యాక్సిడెంట్స్ జరుగుతున్నాయని,ఈ ప్రాంతంలో ఫ్లైఓవర్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టేలా చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులను ఆదేశించారు.ప్రజా సంక్షేమం కోసం కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ప్రాధాన్యతగా చేపట్టిన అన్ని కార్యక్రమాలను అధికారులు సమర్ధవంతంగా అమలు చేసి,లక్ష్యిత ప్రయోజనాలు ప్రజలకు సమగ్రంగా చేరేలా చూడాలని ఎంపీ కోరారు.జిల్లా కలెక్టర్ ఎం.హరినారాయణన్,కందుకూరు శాసన సభ్యులు మానుగుంట మహీధ ర్‌రెడ్డి, ప్రజాప్రతినిధులు చర్చించిన సమస్యలను పరిష్కరించేలా సంబంధిత శాఖల అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులను ఆదేశించారు.ఈ సమావేశంలో జిల్లా చైర్‌పర్సన్ ఆనం అరుణమ్మ, నెల్లూరు నగర పాలక సంస్థ కమిషనర్ వికాస్‌మర్మత్,సీఈఓ చిరంజీవి,డిఆర్‌డిఏ డ్వామా, హౌసింగ్,పిడిలు సాంబశివారెడ్డి ,వెంకట్రావు,నాగ రాజు ,జిల్లా వ్యవసాయశాఖధికారి సుధాకర్‌రాజు,జిల్లా ఉద్యానశాఖాధికారి సుబ్బారెడ్డి,వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## చంద్రబాబునాయుడ్ని చంపాల్సిన వైసిపినాయకులకు లేదు ఎమ్మెల్యే నల్లపరెడ్డిప్రసన్నకుమార్‌రెడ్డి



**బుచ్చి అక్టోబర్ 28 ప్రభాతవార్త** : చంద్రబాబునాయుడ్ని చంపాల్సిన అవసరం వైసిపినాయకులకు, జగన్‌మోహన్‌రెడ్డికి లేదని కోవూరు శాసనసభ్యులు నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి స్పష్టం చేశారు. బుచ్చిరెడ్డిపాళెంలో విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతు చంద్రబాబునాయుడు చేసిన పాపాలు పండాయని ఆయన ఎద్దేవ చేశారు. 370 కోట్లు దోచుకున్న వ్యక్తిని అరెస్టు చేయడం తప్పా! చటం తనపనితాను చేసుకోవడం తప్పా! అని ఆయన ప్రశ్నించారు. పిల్లనిచ్చిన మామను చెప్పులతో కొట్టించిన పాపం ఎక్కడికిపోదని అన్నారు. అలాగే పుష్కరాలలో అనేక మందిని చంద్రబాబునాయుడు బలితీసుకున్నారు. అటువంటి వ్యక్తి మాపైన బురద జల్లడం ఏమిటని ఆయన ప్రశ్నించారు. ఎన్‌టిఆర్‌పైన చెప్పులు వేసినప్పుడు భువనేశ్వరమ్మ ఎక్కడకి పోయిందని ఆయన ప్రశ్నించారు. ఎన్‌టిఆర్‌పై చెప్పులు వేసిన రోజు ఆయన ఇంటికి వచ్చి ఈరోజుతో ఎన్‌టిఆర్ చనిపోయాడని ఆయన అన్న మాటాలు నేటికి గుర్తున్నాయని అన్నారు. ఎన్‌టిఆర్ సంతానం తండ్రికోసం తపన పడకుండా నేడు చంద్రబాబులాంటి వ్యక్తికోసం తపన పడడం సిగ్గు చేటు అని ఆయన విమర్శించారు. చంద్రబాబునాయుడుకి ఎన్‌టిఆర్ గోష్ట తప్పక తగులుతుందని అన్నారు. ఈ సందర్బంగా ఆయన ప్రజలకు ఉచితంగా మందులు పంపిణి చేశారు. ఈకార్యక్రమంలో వవ్వేరు బ్యాంకు అద్యక్షులు యర్రంరెడ్డి గోవర్దన్‌రెడ్డి, తహసిల్దారు సుదీర్, ఎంపిడిఒ పెంచలశ్యామ్, వైస్ చైర్‌పర్సన్ కోటంరెడ్డి లలితారెడ్డి, కౌన్సిలర్ రహమత్‌భాషా, షేక్ షకిలాబేగం, పఠాన్‌నస్రీన్, షేక్ ఇర్షాద్, రాచూరు సత్యనారాయణ, కంతా అనంతమ్మ, మోర్ల జయంతి, చీర్ల ప్రసాద్‌యాదవ్, మోర్ల మురళీ, మోర్ల భరత్ , టౌన్ అద్యక్షులు టంగుటూరు మల్లికార్జునరెడ్డి, మండలపార్టీ అద్యక్షులు చెర్లో సతీష్‌రెడ్డి, కమీషనర్ చంద్రశేఖర్‌రెడ్డి, మైనార్టీనాయకులు షేక్ అల్లాబక్ష్, పఠాన్ మహబూభాషా ( చాంద్ ), డాక్టర్ అల్లాబక్ష్, కోటంరెడ్డి శ్రీకాంత్‌రెడ్డి, రమేష్‌రెడ్డి, కౌన్సిలర్ బిట్రగుంట ప్రమీలమ్మ, రాచూరు సత్యనారాయణ, రామచంద్రాపురం నాయకులు పెంచలయ్య, కౌన్సిలర్ శ్రీదేవి, అంగన్‌వాడీ సూపర్‌వైజర్ శకుంతలమ్మ, అంగన్‌వాడీ కార్యకర్తలు రాజాకుమారి, జ్యోతి, పద్మలత, ఇస్కపాళెం నాయకులు కోడూరు మదుసూదన్‌రెడ్డి, బట్టా విల్సన్, బట్టా ప్రవల్లీక , పలువురు వైసిపినాయకులు, సచివాలయం సిబ్బంది, వాలింటర్లు పాల్గొన్నారు.

## ఆర్టీసి డ్రైవర్‌పై దౌర్జన్యం చేసిన వారందరిని కఠినంగా శిక్షించాలి



**కావలి, అక్టోబరు 28 ప్రభాతవార్త** : ఆర్టీసి డ్రైవర్ రాంసింగ్‌పై దౌర్జన్యం చేసిన వారందరిని యుద్ధప్రాతిపదికన కఠినంగా శిక్షించాలని లేకుంటే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని కావలి ఆర్టీసీ డియం రాపూరు శ్రీనివాసులు హెచ్చరికలు చేశారు. కావలి మున్సిపాల్టీ పరిధిలోని మద్దూరుపాడులో ఆర్టీసి డ్రైవర్‌పై 14 మంది దాడి చేయడాన్ని నిరసిస్తూ శనివారం కావలి ఆర్టీసి ఉద్యోగులు నిరసన నినాదాల ప్రదర్శన నిర్వహించారు. కావలి ఆర్డీవో శీనానాయక్, డిఎస్పీ వెంకట రమణలను కలిసి జరిగిన దారుణం, దౌర్జన్యాలను వివరించారు. దాడి చేసిన వారిని వెంటనే శిక్షించాలని ఈ సందర్బంగా మీడియాతో ఆర్టీసి డియం మాట్లాడారు. గురువారం దాడి జరిగితే ఇప్పటికి దాడి చేసిన వారిని అరెస్ట్ చేయకపోవడం ఏమిటని ఆయన ప్రశ్నించారు. హారన్ కొట్టినందుకు ఆర్టీసి బస్సును వెంబడించి మద్దూరుపాడులో దాడికి పాల్పడటం, హత్య చేసేందుకు యత్నించడం అత్యంత దారుణమన్నారు. విధి నిర్వహణలో వున్న ఆర్టీసీ డ్రైవర్‌ను బస్సు నుంచి కిందకు లాగి సభ్యసమాజం తలదించుకునేలా దౌర్జన్యానికి పాల్పడటం జరిగిందన్నారు. కిందపడేసి కాళ్ళతో, చేతులతో దాడి చేయడం హేయమైన చర్య అన్నారు. వెంటనే అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసి అసిస్టెంట్ మేనేజర్ వి.ఆర్.బాబు, వివిధ సంఘాల నేతలు పి.విజయ్‌బాబు, పసుపులేటి ప్రసాద్, కుందుర్తి వెంకటేశ్వర్లు, డాకారపు రవిప్రకాష్, జనసేన నేత సిద్దు, తదితరులు పాల్గొని మాట్లాడారు.

## కావలిలో వరుస దాడులు పోలీస్, ఎమ్మెల్యేకి పట్టదా !




**కావలి, అక్టోబరు 28 ప్రభాతవార్త** : కావలి ప్రాంతంలో ఇటీవల జరుగుతున్న వరుస దాడులపై పోలీసులకు, ఎమ్మెల్యేకు చీమకుట్టినట్లు కూడా లేదా అంటూ అఖిలపక్ష నేతలు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఆర్టీసీ డ్రైవర్‌పై జరిగిన అమానుష దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. కావలి పట్టణం రైల్వే రోడ్డులోని జర్నలిస్ట్ క్లబ్‌లో అఖిలపక్ష పార్టీల నేతలు చింతాల వెంకట్రావు (కాంగ్రెస్), పసుపులేటి పెంచలయ్య(సిపియం), కరవది భాస్కర్ (సిపిఐయంయల్), బలిజేపల్లి వెంకటేశ్వర్లు (సిపిఐ), పొబ్బా సాయివిఠల్(జనసేన)లు పాల్గొని మాట్లాడారు. కావలి ప్రాంతంలో వరుస దాడులు జరుగుతుంటే పోలీసులు మాత్రం స్పందించడం లేదని దుయ్యబట్టారు. గత నాలుగు సంవత్సరాలుగా పట్టపగలు మహిళలపై, దగదర్తి పెట్రోల్ బంకులో పనిచేస్తున్న తేజ, రైల్వే గేట్‌మెన్‌పైన, హారన్ కొట్టినందుకు కారుపైన, చివరకు విధి నిర్వహణలో వున్న ఆర్టీసి డ్రైవర్‌పై తదితర దాడులు వరుసగా జరుగుతున్నా పోలీసులకు, ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డికి పట్టదా అంటూ విమర్శనాస్త్రాలు సంధించారు. కావలి ప్రాంతంలో సామాన్యుల పరిస్థితి ఏమిటని ప్రశ్నించారు. ఇన్ని దాడులలో సగం పైగా వైసిపి నేతలు దాడులకు తెగబడితే ఈ సంగతి ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డికి తెలియదా అని ప్రశ్నించారు. ప్రతి దాడిపై నాకు ఏమి తెలియదు అన్నట్లు చెప్పడం విడ్డూరంగా వుందన్నారు. ఇలాంటి దాడులు మంచిది కాదని రౌడీ మూకలను ఏరిపారేస్తానని దీనికి పోలీసులే బాధ్యులని వారిపై నెట్టడం ఎమ్మెల్యేకి మంచిది కాదన్నారు. పోలీసులు ఈ ప్రభుత్వంలో ప్రేక్షకపాత్ర పోషిస్తున్నారన్నారు. ప్రతిపక్ష పార్టీలు ప్రజల తరపున మాట్లాడినా, నిరసన తెలిపినా వెంటనే నోటీసులు ఇవ్వడం, హౌస్ అరెస్టులు చేయడం తెలిసినప్పుడు ఇలాంటి ఘటనలపై వేగంగా స్పందించకపోవడం ఏమిటని వారు దుయ్యబట్టారు. ఆర్టీసి డ్రైవర్‌పై దాడి చేసిన సంఘటనలో నిందితులందరూ పోలీసులందరికి బాగా తెలిసినవారేనన్నారు. వారిని అరెస్ట్ చేయడంలో మీనమేషాలు లెక్కపెట్టడం పోలీస్ వృత్తికే కళంకమన్నారు. విధి నిర్వహణలో వున్న ఆర్టీసీ డ్రైవర్‌పై విచక్షణారహితంగా దాడి చేస్తే అందుకు తగ్గ సెక్షన్లు పోలీసులు పెట్టకపోవడం ఎవరికి కొమ్ము కాస్తున్నారని చెప్పాలని డిమాండ్ చేశారు. కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి గ్రావెల్ మాఫియా, క్రికెట్ బెట్టింగ్ తదితర సంఘవిద్రోహ శక్తుల్ని దగ్గరుండి మద్దతు ఇస్తూ రక్షించడం కావలి నియోజకవర్గ ప్రజలందరికి తెలుసునన్నారు. ఇలాంటి సంఘవిద్రోహ శక్తుల్ని ఎమ్మెల్యే కారుల్లో తిప్పుతుంటే దేనికి సంకేతమని వారు తెలిపారు. కావలి ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డి ఆర్టీసి డ్రైవర్‌పై దాడి చేసిన వారందరిని కఠినంగా శిక్షించి ఏరి పారేయాలని ఆయన లెటర్ ప్యాడ్ మీద పోలీసులకు రాసి ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. బయటకు ఖండించడం, లోలోపల నిందితులకు మద్దతు ఇవ్వడం ఈ ఎమ్మెల్యేకు వెన్నతో పెట్టిన విద్య అని దుయ్యబట్టారు. ఆర్టీసీ కార్మికులు చేసే ఉద్యమాలకు తాము బాసటగా నిలుస్తామని తెలిపారు. ఈ సమావేశంలో సిపిఐ కావలి కార్యదర్శి నాగరాజు, దర్గాబాబు, అజాం, తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంత వాతావరణానికి భంగం కలిగించొద్దు !
## ఆర్టీసీ డ్రైవర్‌పై జరిగిన దాడి అత్యంత అమానుషం !!

**కావలి, అక్టోబరు 28 ప్రభాతవార్త** : కావలి నియోజకవర్గం ప్రశాంత వాతావరణానికి నిలయమని ఇటువంటి వాతావరణానికి భంగం కలిగించవద్దని వైసిపి నేతలు హెచ్చరికలు చేశారు. కావలి ఎమ్మెల్యే పార్టీ కార్యాలయంలో శనివారం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వైసిపి పట్టణ అధ్యక్షులు కేతిరెడ్డి శివకుమార్‌రెడ్డి, వైసిపి నేతలు పందిటి కామరాజు, గంధం ప్రసన్నాంజనేయులు, కనపర్తి రాజశేఖర్, దామిశెట్టి సుధీర్‌నాయుడు, తదితర నేతలు పాల్గొని మాట్లాడారు. ఆర్టీసి డ్రైవర్‌పై జరిగిన దాడి అమానుషమన్నారు. దీన్ని ఎవరు ప్రోత్సహించరన్నారు. కావలి నియోజకవర్గంలో ఏది జరిగినా వైసిపి పార్టీకి అంటగట్టడం ఒక పనిగా పెట్టుకున్నారన్నారు. ఇది మంచి పద్ధతి కాదన్నారు. ఈ దాడి అధికార పార్టీకి ఏ మాత్రం సంబంధం లేదన్నారు. తెలుగుదేశం పార్టీ నేతలు నారా లోకేష్, తదితరులు రాజకీయం చేయడం మంచి సాంప్రదాయం కాదన్నారు. రౌడీయిజం తెలుగుదేశం పార్టీ నేతలకు అలవాటన్నారు. కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి పాలనలో రౌడీయిజం, దాడులు అంటే ఏమిటో తెలియదన్నారు. ఏ సంఘటన జరిగినా పార్టీకి పులమడం మంచి పద్ధతి కాదన్నారు. ఇక్కడి తెలుగుదేశం నాయకులు తప్పుడు సమాచారాన్ని అందజేయడం వల్లే టిడిపి నేతలు నారా లోకేష్, బీద రవిచంద్ర, మాలేపాటిలు అధికార పార్టీకి డ్రైవర్ దాడి అంటగట్టడం సమంజసం కాదన్నారు. ఆర్టీసి డ్రైవర్‌పై జరిగిన దాడి వైసిపికి ఏమి సంబంధమని ప్రశ్నించారు. ఈ దాడిని ప్రతి ఒక్కరు ఖండిస్తున్నారన్నారు. కావలికి పట్టిన ఖర్మ ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని బురదజల్లుతున్నారన్నారు. డ్రైవర్‌పై జరిగిన దాడిని ఖండిస్తూ కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి పోలీస్ అధికారులైన డిజిపి, ఎస్పీలతో మాట్లాడారన్నారు. డ్రైవర్‌పై జరిగిన దాడిలో పాల్గొన్న వారిని కఠినంగా శిక్షించాలని ఎమ్మెల్యే పోలీసులను కోరడం జరిగిందన్నారు.

## వీధి రౌడీలకు మద్దతు ఇస్తున్న అధికార పార్టీ నేతలు




**కావలి, అక్టోబరు 28 ప్రభాతవార్త** : కావలి ప్రాంతంలో వైసిపి పాలనలో సామాన్యులపై దాడులు విపరీతంగా పెరిగిపోయాయని జనసేన పార్టీ నేతలు తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. కావలి పట్టణం రైల్వే రోడ్డులోని జర్నలిస్ట్ క్లబ్‌లో శనివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి సమ్మను వెంకట సుబ్బయ్య, పట్టణ అధ్యక్షుడు పొబ్బా సాయివిఠల్, జనసేన నేతలు మన్నెపల్లి రిషికేష్, తిరుమలశెట్టి సుధీర్, బెల్లంకొండ వెంకటేశ్వర్లు, ఆలా శ్రీనాథ్, గట్టుపల్లి కృష్ణయ్య, బెల్లంకొండ మస్తాన్, షేక్ అజాద్, గద్దె నాగార్జున, పోకల వర్మ తదితరులు పాల్గొని మాట్లాడారు. కావలి పట్టణంలో వరుస దాడులు జరుగుతున్నా పట్టించుకునే నాధుడే కరవయ్యారన్నారు. ఒకటి కాదు రెండు కాదు ఇలా ఎన్నో సార్లు అధికార పార్టీకి చెందిన మద్దతుదారుల చేతుల్లో దెబ్బలు తినడం ఈ నియోజకవర్గంలో ఆనవాయితీగా మారిందన్నారు. ఒక ప్రభుత్వ ఉద్యోగి ఆర్టీసీ డ్రైవర్ విధుల్లో వుండి బస్సుకు అడ్డుగా వుందని హారన్ కొడితే ఆ బస్సును వెంబడించి విచక్షణారహితంగా 14 మంది వ్యక్తులు దాడి చేసిన వీడియో దృశ్యాలు చూస్తుంటే ఒళ్లు గగుర్పాటుకు గురవుతున్నాయన్నారు. ఈ దాడి జరిగి రెండు రోజులవుతున్నా నిందితులను పట్టుకోవడంలో పోలీసులు ఘోరంగా వైఫల్యం చెందారన్నారు. బస్సు డ్రైవర్‌కు న్యాయం చేయాలన్నారు. దాడి చేసిన వారిని త్వరతగతిన పట్టుకొని కఠినమైన శిక్షలు వేయాలన్నారు. బస్సు డ్రైవర్‌కు మద్దతుగా కావలి ప్రజలు 'జస్టిస్ ఫర్ బస్సు డ్రైవర్' అన్న ట్యాగ్‌ను ప్రతి ఒక్కరు ఉపయోగించాలన్నారు. అప్పుడే ఇలాంటివి పునరావృతం కావన్నారు. కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి పోకడలపై, పరిపాలన తీరుతెన్నులపై విరుచుకుపడ్డారు.

## గ్రహణం కారణంగ మూతపడ్డ కొండబిట్రగుంట ఆలయం



**బిట్రగుంట, అక్టోబర్28, ప్రభాతవార్తః** బోగోలు మండలం కొండబిట్రగుంటలోని శ్రీప్రసన్న వేంకటేశ్వరస్వామి దేవస్తానాన్ని శనివారం ఆలయశుద్ధి అనంతరం చంద్రగ్రహణం కారణంగ మూసివేసినట్లు ఆలయ కార్యని ర్వహణాదికారి అరవ రాధాకృష్ణ తెలిపారు. ఈఆలయాన్ని ఈనెల 29వ తేదీన గ్రహణం అనంతరం సంప్రోక్షణచేసి దైవదర్శనానికి అనుమతించడం జరుగుతుందని కావున భక్తులు గమనించాల్సిందిగ ఆయన కోరారు.

## పి.ఎస్.ఆర్ ట్రస్ట్ ఆద్వర్యంలో మంగళసూత్రం బహుకరణ



**బిట్రగుంట, అక్టోబర్28, ప్రభాతవార్తః** బోగోలు మండలం కోళ్ళదిన్నె గ్రామంలో శనివారం పందిపట్ల మస్తానయ్య, వేదవతి గారి కుమారుడివివాహ సందర్భంగ నూతన వధూవరులకు పసుపులేటి సుదాకర్‌రావు ఆదేశాల మేరకు ట్రస్ట్ సభ్యుడు పసుపులేటి వెంకటేశ్వర్లు మంగళసూత్రాన్ని వితరణగ బహూకరించారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు.

## ఆర్.ఎస్.ఆర్ కళాశాల్లో ఇంటర్ యూనివర్సిటి చెస్ పోటీలు



**బిట్రగుంట, అక్టోబర్28, ప్రభాతవార్త** : బోగోలు మండలం కడనూతల ఆర్.ఎస్.ఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం జె.ఎన్.టి.యు అనంతపురం యూనివర్సిటి పరిధిలో గల ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులకు చదరంగం పోటీలు నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి.వి.ఎం రెడ్డి తెలిపారు. ఈటోర్నమెంటు యూనివర్సిటి ఫిజికల్‌డైరెక్టర్ డాక్టర్ బి జోజిరెడ్డి ఆద్యర్యంలో జరిగాయని పేర్కొన్నారు. తమ కాళాశాలలో ఈపోటీలు తొలిసారిగ నిర్వహించడంవల్ల విద్యార్థులలో దాగివున్న సృజనాత్మకత, నైపుణ్యం వంటివి వృద్దిచెందుతాయని ఆయనతెలిపారు. అనంతరం విజేతలకు బహుమతులు అందజేశారు. ఈకార్యక్రమంలో కళాశాల ఎ.ఒ ఆర్.వి రమణారెడ్డి, ఫిజికల్ డైరెక్టర్ ఎ కిరణ్‌కుమార్‌తోపాటు పలువురు విభాగాల అదిపతులు వివిద కళాశాలలనుంచి వచ్చిన విద్యార్థులు అద్యాపకులు పాల్గొన్నారు.

## ప్రైవేటు బస్సుల ఇష్టారాజ్యం



**నెల్లూరు క్రైమ్, అక్టోబర్ 28, ప్రభాతవార్త** నెల్లూరు నగరం అంచెలంచలుగా అభివృద్ధి చెందుతున్న కోణంలో నెల్లూరు నుండి వివిధ ప్రాంతాలకు రోజు వందల మంది ప్రయాణికులు ప్రైవేటు బస్సుల ద్వారా ప్రయాణాలు సాగిస్తూ ఉంటారు. ఈ ప్రైవేటు బస్సులే నెల్లూరు నగర ప్రజల పాలిట శాపాలుగా మారుతున్నాయి. అదేంటి ప్రైవేటు బస్సులు ప్రజలకు శాపాలు ఏంటి అనుకుంటున్నారా..? అదేనండి వివరాల్లోకి వెళ్తే.. సాయంత్రం 6గంటలు దాటిందంటే నగరంలో అతి రద్దీగా ఉండే ప్రాంతాల్లో మినీ బైపాస్ రోడ్డులోని పూలే బొమ్మ సెంటర్ ఒకటి, ఇక్కడి నుంచి నిత్యం వందలాది బస్సులు దేశంలోని ప్రధాన నగరాలకు ప్రయాణికులను చేరవేసేందుకు ప్రైవేటు బసు యజమానులు తమ బస్సులను నడిపిస్తుంటారు. నడి రోడ్డు మీదే ప్రైవేటు బస్సులను ఆపి ప్రయాణికులను ఎక్కించుకుంటున్న ఇది ఏంటని అడిగే నాధుడే లేడు. ఒక వేళ అలా ఎవరైనా అడిగితే వారిని కొట్టిన సందర్భాలు కోకొల్లలు. ఇంత జరుగుతున్నా ట్రాఫిక్ పోలీసులకు తెలియదా అంటే ఎందుకు తెలియదు నగరం మొత్తం నిత్యం జల్లెడ పట్టే ట్రాఫిక్ పోలీసులు, తమ సీసీ కెమెరాల ద్వారా ఎక్కడ ఎం జరిగింది అని క్షుణ్ణంగా పరిశీలించే ట్రాఫిక్ పోలీసులకు ఇది ఎందుకు తెలియదు అంటే నెలవారి మామూలు మత్తులో తూగుతున్నారని నగర ప్రజలు గుసగుసలాడుతున్నారు. సాయంత్రం 6గంటల తర్వాత మినీ బైపాస్ రోడ్డు నుండి ఆత్మకూరు బస్టాండ్‌కు లేదా ప్రధాన రైల్వే స్టేషన్‌కి వెళ్లాలంటే సుమారు 2గంటల సమయం తక్కువ కాకుండా పడుతుంది అనేది ప్రజల అభిప్రాయం. ప్రజల అభిప్రాయాన్ని కాదనలేని పరిస్థితులు కూడా మనకు నిత్యం కనపడుతూ ఉన్నాయి. అందుకే అన్నారు ప్రైవేటు బస్సులు నగర ప్రజల పాలిట శాపాలుగా మారుతున్నాయని, ఇకనైనా జిల్లా పోలీసు అధికారులు మినీ బైపాస్ రోడ్డులో నిలిచే ప్రైవేటు బస్సులు పట్ల వాటి యజమానులు పట్ల చర్యలు తీసుకుంటారని నగర ప్రజలు ఆశపడుతున్నారు. వారి ఆశ తీరుతుందో లేదో చూద్దాం.

## బూత్ లెవల్ అధికారులతో సమీక్ష సమావేశం



**ఉదయగిరి, అక్టోబర్28, ప్రభాతవార్త** : ఉదయగిరి మండలంలోని తహశీల్దార్ కార్యాలయంలో ఓటర్ల ముసైదాజాబితా విడుదల చేసిన నేపథ్యంలో బూత్ లెవల్ అధికారులతో ఎన్నికల రిటర్నింగ్ అధికారి రాజా రామేష్ ప్రేమ్‌కుమార్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటర్ల జాబితాలో తప్పు, ఒప్పులు ఉన్నా సరిచేసుకోవచ్చునని, కొత్త ఓట్లు నమోదు చేసుకోవచ్చునని జనవరి 2023 నాటికి 18సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ కొత్త ఓటర్‌గా పేర్లు నమోదు చేసుకోవచ్చునని తెలిపారు. ఈ అవకాశండిశంబర్ 27వరకు ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉదయగిరి తహశీల్దార్ సానా శ్రీనివాసులరెడ్డి పాల్గొన్నారు.

## డ్రైవర్‌పై దాడిన నిరసనగా ఆందోళనలు



**ఉదయగిరి, అక్టోబర్28, ప్రభాతవార్త** : ఉదయగిరి మండలంలోని ఆర్టిసి డిపో వద్ద నిన్న కావలి వద్ద జరిగిన బస్సు డ్రైవర్ బిఆర్ సింగ్ ఘటనపై కార్మిక యూనియన్ నాయకులు జాయింట్ కమిటీ యూనియన్ గా ఏర్పడి ఆందోళన కార్యక్రమాలు చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విధుల్లో ఉన్న ఆర్టీసి ఉద్యోగిపై విచక్షణా రహితంగా భౌతిక దాడికి దిగిన 14మందిని కఠినంగా శిక్షించే వరకు తమ ఆందోళనలు జాయింట్ యాక్షన్ కమిటీ తరుపున ఉంటాయని తెలిపారు. నాయకులు వెంకటేశ్వర్లు, ఎస్‌దానీ ఈ సంఘటనను తీవ్రంగా ఖండించారు. దాడికి పాల్పడిన వారు ఏ స్థాయిలో ఉన్నా వారిపై పోలీసుశాఖ చట్టపరమైన చర్యలు చేపట్టి వారిని శిక్షించకపోతే ఆందోళనను తీవ్రతరం చేస్తామని విధులను బహిష్కరించడానికి కూడా వెనుకాడబోమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఉదయగిరి ఆర్టీసీ డిపో నాయకులు, కార్మికులు, సిబ్బంది పాల్గొన్నారు.

## సిఐ గిరిబాబు ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం




**ఉదయగిరి, అక్టోబర్28, ప్రభాతవార్త** : ఉదయగిరి మండలంలోని పోలీస్ సర్కిల్ కార్యాలయంలో పోలీస్ అమరవీరుల సంస్కరణ దినం 2023ను పురస్కరించుకుని సర్కిల్ ఇన్స్‌ప్‌క్టర్ వి.గిరిబాబు పలు కార్యక్రమాలను చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా ఎస్పీ డాక్టర్ తిరుమలేశ్వరరెడ్డి సూచనలమేరకు ఉదయగిరి పరిధిలోని సతీరామపురం, ఉదయగిరి, దుత్తలూరు, వరికుంటపాడు మండలాల పోలీస్ సిబ్బందితో కలిసి మోగా రక్తదాన శిబిరాన్ని స్టేషన్ ఆవరణలో ఏర్పాటు చేశామని తెలిపారు. ఈ నెల 21వ తేదీ నుండి 31వ తేదీ వరకు హైస్కూల్లలో కాంపిటీషన్ ఎగ్జామ్స్ చేపట్టామని రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశామని వారు తెలిపారు. ఉదయగిరి సామాజిక ఆరోగ్య కేంద్రం నుండి సిబ్బందితో కలిసి ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరానికి దాదాపుగా 100మంది స్వచ్ఛందంగా రక్తాన్ని దానం చేశారని ఆయన తెలిపారు. ఈ శిబిరానికి వచ్చి రక్తాన్ని దానం చేసిన ప్రతిఒక్కరికీ పోలీసుల తరుపున ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దుత్తలూరు ఎస్సై ఎన్.ప్రభాకర్, ఉదయగిరి ఎస్సై ఇంద్రసేనారెడ్డి, వరికుంటపాడు ఎస్సై విజయ్‌శ్రీనివాసులు, పోలీస్ సిబ్బంది, ఎమ్ ఆర్‌పిఎస్ నాయకులు బకీర్ జాషువా, బెజవాడ గురవయ్య, తదితరులు పాల్గొన్నారు.

## చేతి పంపు ద్వారా త్రాగునీరు అందించండి



**ఉదయగిరి, అక్టోబర్28, ప్రభాతవార్త** : నియోజకవర్గ కేంద్రమైన ఉదయగిరి మండల ంలోని తహశీల్దార్ కార్యాలయంలో చేతిపంపు 17011నెంబర్ గల చేతిపంపు శిదిలావస్తలో ఉన్నా కూడా అధికారులు ఎవ్వరూ పట్టించుకోవడం లేదని స్థానికులు వాపోయారు. తహశీల్దార్ కార్యాలయంలో ఉన్నటువంటి ట్రెజరరీ సబ్‌రిజిస్ట్రార్, బిఎస్‌ఎన్‌ఎల్ ఆఫీస్ లాంటి పలు కార్యాలయాలకు రోజువారి తమ పనుల కోసం మండలం చుట్టుపక్కల గ్రామాల నుండి కొన్ని వందలమంది ప్రజలు రోజూ రాకపోకలు సాగిస్తుంటారు. తాగునీటి కోసం ఏర్పాటు చేసిన ఈ పంపు పూర్తిగా చెడిపోయి నీరు కలుషితం అవ్వడం వలన వినియోగానికి పనికిరాకుండా పోయింది. ఈ చేతిపంపు విషయమై స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఎన్నిసార్లు విన్నవించుకున్నా అధికారులలో చలనం లేదని వారు తెలిపారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు చర్యలు తీసుకుని చేతిపంపును రిపేర్ చేయించగలిగితే ప్రజల దాహార్తిని తీర్చిన వారవుతారని వారు తెలిపారు.

## ఉదయగిరిలో గ్రావెల్ మాఫియా ఆగడాలు



**ఉదయగిరి, అక్టోబర్28, ప్రభాతవార్త** : మండలంకేంద్రమైన ఉదయగిరిలో గంగిరెడ్డి పల్లె నుండి ఉదయగిరికి ఎలాంటి అనుమతి పత్రాలు లేకుండా గ్రావెల్‌ను పట్టపగలు అక్రమార్కులు తరలించుకుపోతున్నారని స్థానిక ప్రజలు వాపోయారు. ఇరిగేషన్ డిపార్ట్‌మెంట్ నుండి కానీ, రెవెన్యూ శాఖ నుండి కానీ, పోలీస్ శాఖ నుండి ఎలాంటి అనుమతులు పొందకుండానే రాజకీయ అండదండలతో తమ ఇష్టానుసారంగా గ్రావెల్ మాఫిమా చెలరేగిపోవడాన్ని స్థానికులు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. ఈ గ్రావెల్ మాఫియా ప్రభుత్వ ఖజానాకులక్షల రూపాయల నష్టాన్ని కలిగించడమే కాకుండా గ్రావెల్ తోలే సమయంలో ఎలాంటి సేఫ్టీని పాటించకపోవడంతో రోడ్లపై విచక్షణా రహితంగా వాహనాలు నడుపుతుండడంతో గ్రావెల్ రోడ్డుపై పడి ద్విచక్ర వాహనదారులకు తీవ్ర ఇబ్బంది కలిగిస్తున్నాయని తెలిపారు. ఈ గ్రావెల్ తోలే సమయంలో మితిమీరిన సమయంలో ఒక ట్రాక్టర్ బోల్తా పడిన ఘటన రోడ్డుపై వెళ్తున్న ప్రయాణికులకు భయాందోళనలు కలిగించింది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు గ్రావెల్ మాఫియాను అరికట్టి శాఖపరమైన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## ధ్వజస్తంభ ప్రతిష్టకు తరలిరండి

**కావలి రూరల్, అక్టోబరు 28 ప్రభాతవార్త** కావలి రూరల్ మండలం అన్నగారిపాళెం సమీపంలో వేంచేసియున్న శ్రీ ముందర పొట్టెమ్మ తల్లి సమేత గంగమ్మ తల్లి దేవస్థానంలో నవంబరు 2వ తేది నుండి 4వ తేది వరకు జరుగుతున్న ధ్వజస్తంభ ప్రతిష్ట, కుంభాభిషేక మహోత్సవానికి భక్తులు, ప్రజలు తరలివచ్చి అమ్మవార్ల కృపకు పాత్రులు కాగలరని ఆలయ కమిటీ సభ్యులు పులగం రామారావు, ఒగిరాల సుధాకర్, పార్వతయ్యలు తెలిపారు. ధ్వజస్తంభానికి దాతలు ఒట్టూరు గ్రామస్తులని తెలిపారు. శనివారం కావలి పట్టణం, రూరల్ మండలంలోని ప్రముఖులకు ఆహ్వాన కరపత్రాలు అందజేయడం జరిగిందని తెలిపారు.

## కావలి సబ్ జైలులో న్యాయ విజ్ఞాన సదస్సు



**కావలి, అక్టోబరు 28 ప్రభాతవార్త** కావలి సబ్ జైలులో కావలి మండల లోక్అదాలత్ ఆధ్వర్యంలో శనివారం న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు ముఖ్యఅతిధిగా కావలి ప్రిన్సిపల్ సివిల్ జడ్జి ఆర్.వరలక్ష్మి పాల్గొన్నారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి ఖైదీలకు చట్టాలపై అవగాహన కల్పించారు. సమాజంలో చెడు ప్రభావాలను వదిలి మంచిగా మెలగాలని తెలిపారు. ఈ సదస్సులో లీగల్ ఎయిడ్ మెంబర్ ఐ.సాయిప్రసాద్, జైలు సూపరింటెండెంట్ చినసుబ్బయ్య, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ముందుచూపు ఉన్న ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ; మేకపాటి



**కలిగిరి, అక్టోబర్28, ప్రభాతవార్త;** రాష్ట్రాన్ని అబివృద్ధి పదంలో దేశంలోనే ముందు చూపున్న ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి అని వైసిపి ఉదయగిరి ఇన్చార్జీ మేకపాటి రాజగోపాలరెడ్డి తెలిపారు. శనివారం కలిగిరి మండలం వెలగపాడులో నూతనంగా నిర్మించిన సచివాలయ భవన ప్రారంబోత్సావానికి మేకపాటి ముఖ్య అతిదిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలోనే ఏముక్యమంత్రీ చేయని అబివృద్ది జగన్మోహన్‌రెడ్డి చేస్తున్నారన్నారు. కోట్లాదిరూపాయలు కర్చుపెట్టి ప్రతి పంచాయితీకీ సచివాలయ భవనం ఏర్పాటు చేసి అందులో పదులసంఖ్యలో ఉద్యోగులను కూర్చోబెట్టి ఆయాప్రాంత ప్రజలకు సేవలు చేస్తున్నారన్నారు. సచివాలయ వ్యవస్తవల్ల ఈనాడు ఎన్ని వేల ఉద్యోగాలు వచ్చాయో, వాలెంటీర్ల వ్యవస్తవల్ల ప్రజలకు ప్రభుత్వ పథకాలు ఎంత దగ్గరైనాయో ప్రజల స్పందనే చెబుతుందన్నారు. 24లో మరలా ముక్యమంత్రిగా ప్రతిఒక్కరూ జగనన్నను గెలిపించెకోవాలన్నారు. 30వ తేదీనండి మన నియోజకవర్గంలోని కలిగిరి, ఉదయగిరి, జలదంకి మండలాల్లో బస్సుయాత్ర జరగనున్నదని ఈయాత్రలను ప్రజలు వైసిపి కార్యకర్తలు దిగ్విజయంగా పూర్తిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కలిగిరి జడ్పీటీసి పాలూరి మాల్యాద్రిరెడ్డి, మండల పార్టీ కన్వీనర్ కాటం రవీంద్రారెడ్డి, చేరెడ్డి సుబ్బారెడ్డి యంపిడిఓ కళాదర్‌రావు, మండల తాసిల్దారు రామక్రిష్ణ తదితరులు పాల్గొన్నారు. ఇది ఇలా ఉంటే తమ కాలనీల్లో రోడ్డులేక ఇబ్బందులు పడుతున్నామని ఉన్నరోడ్డు అక్రమణలకు గురైందంటే యస్సీలు కొందరు ఇన్చార్జీ దృష్టికి తెచ్చారు. దీనిని పరిష్కరించాంటూ మేకపాటి అధికారులకు వివరించారు.

## ఘనంగా మహర్షి వాల్మీకి జయంతి వేడుకలు



**కోవూరు, అక్టోబర్28 ప్రభాతవార్త :** మహర్షి వాల్మీకి జయంతి సందర్భంగా శనివారం స్థానిక మండల పరిషత్ కార్యాలయ ప్రాంగణంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల పరిషత్ అధ్యక్షురాలు టి. పార్వతి మాట్లాడుతూ మహర్షి వాల్మీకి ఒక బోయ కులంలో పుట్టి మహర్షిలచే జ్ఞానం పొంది మహా కవిగా మారి రామాయణాన్ని రచించారన్నారు. అటువంటి మహనీయుని బాటలో ప్రతి ఒక్కరూ ముందుకు సాగాలని ఈ సందర్భంగా ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యురాలు శ్రీలత, వైస్ ఎంపీపీ ఎస్. నరసింహులురెడ్డి, సీనియర్ అసిస్టెంట్ ముజీంబ్, డ్వామా ఏపీవో సుబ్బారావు, కోఆప్షన్ సభ్యులు జుబేర్ బాషా, టైపిస్ట్ హుమయున్, డ్వామా సిబ్బంది ఉన్నారు.

## ఎమ్మెల్యే ప్రసన్నను కలిసిన కాలేజ్ యాజమాన్యం



**కోవూరు, అక్టోబర్28 ప్రభాతవార్త :** కోవూరు ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డిని శనివారం ఆయన గృహంలో శ్రీ వెంకటేశ్వర ఇంజనీరింగ్ కళాశాల నూతన యాజమాన్యం గుణశేఖర్, వ్యవస్థాపకులు బాబు నాయుడు మర్యాదపూర్వకంగా కలిశారు. కళాశాలకు సంబంధించిన పలు విషయాలను చర్చించారు.

## చంద్రబాబుకి ఏమి జరిగినా జగన్ బాధ్యుడు



**నెల్లూరు అక్టోబర్ 28, ప్రభాతవార్త-వైద్యం** తెలుగుదేశం పార్టీ మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అనారోగ్యంతో ఇబ్బందులు ఎదుర్కుంటున్నా, కనీసం రాష్ట్రపతి, కేంద్రం, గవర్నర్‌లు పట్టించుకోకపోవడం దారుణమని, ఆయనకి ఏమైనా జరిగితే, పూర్తి బాధ్యత జగన్ వహించాల్సి ఉంటుందని తెలుగు దేశం పార్టీ రాష్ట్ర బీసీసెల్ ఉపాధ్యక్షుడు ధర్మవరం సుబ్బారావు పేర్కొన్నారు. శనివారం నగరంలోని సంతపేట 46, 47 డివిజన్లలో డాక్టర్ ధర్మవరం గణేష్‌కుమార్ ఆధ్వర్యంలో బాబుతో నేను కార్యక్రమాన్ని నిర్వహించాడు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా సుబ్బారావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగన్ కళ్ళలో ఆనందాన్ని చూడడం కోసం సిఐడి ఆత్మవంచన చేసుకుని నిజాయితిపరుడైన చంద్రబాబుని జైలుకి పంపించి 50రోజులు పూర్తి అయిందని ఆవేదన వ్యక్తం చేశారు. జైల్లో ప్రాణహాని ఉందని స్వయానా చంద్రబాబు లేఖ రాసినా ఇప్పటి వరకు కేంద్రం ఎలాంటి నిర్ణయం తీసుకోకపోవడం దుర్మార్గమన్నారు. ఆయన్ని జైల్లో అంతమొందిచాలనే ఆలోచనలో ఉన్నట్లు ఆయన అనుమానాన్ని వ్యక్తంచేశాడు. బాబుకి తోడుగా ప్రపంచమంతా ఉందని ఆయనకు ఏమైనా అయితే రాష్ట్రం అల్లకల్లోలం అవుతుందని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు పాల్గొన్నారు.

## సొసైటీ అభివృద్ధికి రైతులు సహకరించాలి



**కోవూరు, అక్టోబర్28 ప్రభాతవార్త :** పడుగుపాడు సహకార సొసైటీ సేవలను రైతులు పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని సొసైటీ చైర్మన్ ఆర్. మల్లికార్జున్‌రెడ్డి తెలిపారు. స్థానిక శాంతినగర్‌లో ఉన్న సొసైటీ కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ సొసైటీకి సంబంధించిన ఇనమడుగు గ్రామంలో 25 సెంట్ల పాత గోదాము ఉందని, అందులో హెచ్‌పీసీఎల్ పెట్రోల్ బంక్ ఏర్పాటు చేసేందుకు అనుమతులు వచ్చాయన్నారు. త్వరలోనే కోవూరు ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి సహకారంతో నిర్మాణ పనులను ప్రారంభించేలా చర్యలు తీసుకుంటామన్నారు. ముఖ్యంగా సొసైటీ కార్యాలయంలో బ్యాంక్ ఏర్పాటు చేయడం జరిగిందని, రైతులు బంగారంపై తక్కువ వడ్డీతో రుణాలు పొందాలన్నారు. అదేవిధంగా లాకర్ సౌకర్యం కూడా బ్యాంక్‌లో ఏర్పాటు చేయడం జరిగిందని, దీనిని కూడా రైతులు పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ సీఈవో గోవర్ధన్‌రెడ్డి, డైరెక్టర్లు ప్రసాద్, జనార్ధన్ ఉన్నారు.

## ప్రభుత్వ పథకాలు అర్హులందరికీ అందాలి



**కోవూరు, అక్టోబర్28 ప్రభాతవార్త :** ప్రభుత్వం అందించే పథకాలు అర్హత కలిగిన వారందరికీ అందించేలా వలంటీర్లు ప్రత్యేక దృష్టి పెట్టాలని ఎంపీడీవో శ్రీహరి అన్నారు. కోవూరులోని 5వ సచివాలయం ప్రాంతంలో శనివారం వలంటీర్లు , గ్రామ సచివాలయ ఉద్యోగులతో ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వలంటీర్లు ప్రభుత్వం వారికి కేటాయించిన విధులు, బాధ్యతలను సక్రమంగా నిర్వహిచాలన్నారు. అదేవిధంగా సోమవారం జరిగే జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాన్ని పూర్తిస్థాయిలో విజయవంతం చేసేలా సమిష్టి కృషి అవసరమన్నారు. ఈ కార్యక్రమంలో ఈవోపీఆర్డీ , తదితరులు ఉన్నారు.

## పౌష్టికాహారం తప్పక తీసుకోవాలి



**కోవూరు, అక్టోబర్28 ప్రభాతవార్త :** గర్భవతులు, బాలింతలు అంగన్‌వాడీ కేంద్రాల్లో అందిస్తున్న వైఎస్సార్ సంపూర్ణ ఆరోగ్య పోషణ కిట్లను పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర వ్యవసాయ సలహా మండలి సభ్యులు నిరంజన్‌బాబురెడ్డి అన్నారు. స్థానిక వశిష్ట ఆంగ్ల మాధ్యమ పాఠశాలలో శనివారం ఏర్పాటు చేసిన ఐసీడీఎస్ స్టాల్‌ను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాల పరిధిలోని తల్లిదండ్రులు తమ బిడ్డలను అంగన్‌వాడీ కేంద్రాల్లో చేర్పించాలని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. గతంతో పోలిస్తే ప్రస్తుతం అంగన్‌వాడీ కేంద్రాలు చిన్నారులకు విజ్ఞానం అందించే మానసిక కేంద్రాలుగా తయారయ్యాయని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. అనవంతరం స్టాల్‌లో తక్కువ ఖర్చుతో చేసిన పౌష్టికాహారాన్ని రుచి చూశారు. ఎంపీపీ టి.పార్వతి, వైస్ ఎంపీపీ నరసింహులురెడ్డి, జెడ్పీటీసీ సభ్యురాలు శ్రీలత, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ రాధిక, అంగన్‌వాడీ కార్యకర్తలు ఉన్నారు.

## హారన్ కొడితే చంపేస్తారా

**నెల్లూరు అక్టోబర్ 28, ప్రభాతవార్త-వైద్యం** వైసీపీ ప్రభుత్వంలో సామాన్య ప్రజలకే కాక, ప్రభుత్వ ఉద్యోగులకు కూడా రక్షణ కరువైందని, ఆర్టీసీ బస్సు డ్రైవర్ హారన్ కొడితే అతనిని చంపేస్తారాని తెలుగు దేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర శనివారం ఒక ప్రకటనలో ఆ దాడిని ఖండించారు. ఈ ఘటనను చూస్తూంటే రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ ఉందానే అనుమానం కలుగుతోందన్నారు. హారన్ కొట్టినందుకు బస్సును వెంబడించి అడ్డుకుని, తీవ్రంగా కొట్టడమే కాకుండా చంపేస్తామని ఎవడు అడ్డువస్తాడో చూస్తామని వచ్చిన వాడిని పాతిపెడతామని అన్నారంటే వారు ఎంతకు తెగబడ్డారో అర్ధం చేసుకోవచ్చన్నారు. ఇందంతా చూస్తూంటే వ్యక్తిగత కక్ష పెట్టుకునే డ్రైవర్‌ని కొట్టినట్లున్నారన్నారు. పోలీసులు నిజాయితీగా పనిచేసే విధులను మానేసి నాలుగేళ్ళు అయిందన్నారు. ప్రభుత్వానికి, పోలీసులకు ఏ మాత్రం చిత్తశుద్ధి ఉన్నా దాడికి తెగబడిన దుండగులపై హత్యాయత్నం కేసు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన ఆ ప్రకటనలో కోరారు.

## సామాజిక సాధికార యాత్ర కాదు



**నెల్లూరు అక్టోబర్ 28, ప్రభాతవార్త-వైద్యం** వైసీపీ చేపట్టిన సామాజిక, సాధికార బస్సుయాత్ర కాదని, అది ఆపార్టీలోని నేతలను వైసీపీ పార్టీని వీడిపోకుండా టీడీపీ, జనసేన పార్టీలలోకి పోకుండా వారిని బుజ్జగించేందుకు చేపట్టిన యాత్రని తెలుగుదేశం పార్టీ జిల్లా అధికార ప్రతినిధులు పఠాన్ సాబిర్‌ఖాన్, చెముకుల కృష్ణచైతన్యలు పేర్కొన్నారు. శనివారం నగరంలోని తెలుగుదేశం పార్టీ జిల్లా కేంద్ర కార్యాలయంలో వారు విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సాబిర్‌ఖాన్, కృష్ణచైతన్యలు మాట్లాడుతూ నాలుగున్నరేళ్ళలో వైసీపీ రాష్ట్ర ప్రజలకు ఏమి చేయలేదని, ఇలాగే రేపు ఎన్నికలకు పోతే కనీసం డిపాజిట్లు కోల్పోతామనే ఆలోచన ఒకటైతే, రాష్ట్రంలోని చోటా, మోటా నాయకులు తమకు పదవులు లేవని, కనీసం కమిషన్లు దండుకోలేకపోయామని పదవులు పొందిన కొద్దిమంది మాత్రమే పక్కాగా సెటిలయ్యారనే ఆలోచనలో ఉంటూ పార్టీ మారేందుకు సిద్ధం అవుతున్న నాయకులను ధనం, అంగబలం, నయానో భయానో భయపెట్టి పార్టీ మారకుండా ఉండేందుకు ఈ బస్సుయాత్రని ఆరోపించారు. ఎంపీ గోరంట్ల మాధవ్ మాట్లాడిన మాటలను వారు తీవ్రంగా ఖండించారు. 2024లో జగన్ గెలవాలి చంద్రబాబు ఓడిపోవాలని అనడం ఈ రాష్ట్రంలో ప్రజాస్వామ్యం బ్రతికే ఉందాని ప్రజలకు అర్ధం కాని పరిస్థితుల్లో ఉన్నారన్నారు. 2019లోఎన్నికల్లో జగన్ ప్రభుత్వం గద్దెని ఎక్కడం కోసం తన సొంత బాబాయిని చంపిన కిరాతకుడని వారు ధ్వజమెత్తారు. ఈ యాత్ర ప్రజాదరణ కరువైన తరుణంలో, ఏమి చేయాలో అర్థం కాని పరిస్థితుల్లో టీడీపీ నాయకులపై అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదని వారు హెచ్చరించారు. ఇలాంటి నీచమైన మాటలతో సంస్కృతిని దిగజార్చే విధంగా వైసీపీ నేతలు మాట్లాడుతూ జగన్ దగ్గర పదవులు పొందడం సిగ్గుచేటన్నారు. సిగ్గు శరం లేకుండా ప్యాట్ విప్పి మహిళాలోకం సిగ్గుతో తలదించుకునేలా పనులు చేసే నువ్వా సామాజికం గురించి మాట్లాడేదన్నారు. 34 కార్పొరేషన్లు ఏర్పాటు చేసి కనీసం కూర్చోవడానికి కుర్చీ ఇవ్వని సీఎం సామాజిక న్యాయం చేస్తున్నారో అడిగే దమ్ము మాధవ్‌కి ఉందాని ప్రశ్నించారు. మాధవ్ నోరు అదుపులో పెట్టుకో లేనిపక్షంలో నీకు సరైన సమాధానం చెపుతామని వారు హెచ్చరించారు. ఈ సమావేశంలో నటకరాణి వెంకట్, దేవరకొండ ప్రసాద్, మల్లీ కుమార్, రాజా, వెంకటశేషు, సుబ్రమణ్యం, సత్తార్, శ్రీనులు పాల్గొన్నారు.

## బద్వేల్ డిపోకు తృటిలో తప్పిన ప్రమాదం

**సీతారామపురం అక్టోబర్ 28 ప్రభాతవార్త** బద్వేల్ డిపోకి చెందిన ఆర్టీసి బస్సుకు శనివారం సీతారామపురం పోరు మామిళ్ళ క్రాస్ మార్గంలో అదుపుతప్పి కొండను ఢీకొని ప్రమాదానికి గురైంది. వివరాలలోకి వెళితే బద్వేల్ నుండి పామురుకు వెళుతున్న ఆర్టీసి బస్సు సీతారామపురం, పోరుమామిళ్ళ ఘాట్ మార్గంలో బస్సుకు బ్రేకులు పెయిల్ కావడంతో డ్రైవర్ చాకచక్యంగాలోయలోకిబస్సు వెళ్ళకుండా తప్పించడంతో ఆర్టీసి బస్సు పెను ప్రమాదం నుండి బయట పడింది. ఈ బస్సులో డ్రైవర్ కండెక్టర్‌తో సహా 25 మంది ప్రయాణికులున్నారు. బస్సులో ప్రయాణికులు ఊపిరి పీల్చుకున్నారు.

**పత్రికా ప్రకటన**

12-10-2023 తేది కావలి టౌన్, ట్రంకు రోడ్డు, BPS దగ్గర జిరాక్స్ సెంటరు నందు ఈ క్రింది విక్రయ పత్రములు పోయినవి. దొరికినవారు తెలియజేయగలరు.
డాక్యుమెంటు నెం. 7641/2010 తేది 20.12.2010
డాక్యుమెంటు నెం. 1998/1996 తేది 12.11.1996
ఇట్లు... జి.వి.సురేంద్ర బాబు,
సెల్: 9494292511

**పడుగుపాడు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం లిమిటెడ్ -5660**
శాంతి నగర్, కోవూరు-524137, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా.

ఆర్.ఒ.సి. నెం.-01/2023 | **టెండరు ప్రకటన** | తేది 22.10.2023

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా కోవూరు లోని పడుగుపాడు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం లిమిటెడ్ కు సంబందించి ఈ క్రింది షెడ్యూలులో తెలిపిన శిధిలావస్థలో ఉన్న భవనాన్ని తొలగించుటకుగాను సీల్డు టెండర్లు కోరబడుచున్నవి. టెండర్లో పాల్గొనదలచినవారు తేది 30.10.2023 సోమవారం ఉదయం 10.00 గంటల నుండి 3.00 గంటల వరకు సహకార సంఘము సి.ఈ.ఓ వారిచేగాని, లేక వారి అనుమతి పొందినవారిచే గాని టెండర్లు స్వీకరించబడును. సదరు టెండర్లను అదే రోజు మధ్యాహ్నము హాజరు కాబడిన టెండరు దారుల సమక్షములో తెరువబడును. ఇతర వివరములకు కార్యాలయపని వేళలలో సంప్రదించవలెను.

| వరుస నెం. | టెండరు వివరములు |
|---|---|
| 1 | సహకారసంఘానికి హెచ్‌పిసిఎల్ కంపని వారి పెట్రోల్ బంక్ నాబార్డు వారి సహకారముతో మంజూరు కాబడినది. ఈ పెట్రోల్ బంకు నిర్మాణము చేయుటకు మా సంఘము పరిధిలోని ఇనమడుగు గ్రామములో సర్వే నెం.422/1లో 0.25 సెంట్ల 11 గదుల పాతగోదాము కలదు. అది శిధిలావస్థలో ఉన్నందున దానిని పగులగొట్టి 11 గదుల యందలి తలుపులు, దంతులు పొందేందుకు టెండర్లు ఆహ్వానించడమైనది. గమనిక : టెండరును రద్దు చేయుటకు లేదా వాయిదా వేయుటకు సహకారసంఘానికి పూర్తి అధికారములు ఉన్నవి. |

(కొండూరు గోవర్ధనరెడ్డి)
సొసైటీ సి.ఈ.ఓ
ఫోను: 8498062867

(రామిరెడ్డి మల్లికార్జునరెడ్డి)
సొసైటీ చైర్ పర్సన్
ఫోను: 9440333346

## ప్రజారోగ్యమే లక్ష్యంగా జగనన్న వైద్య ఆరోగ్య సురక్ష

**బోజ్జనపల్లి(రాపూరు), అక్టోబరు28ప్రభాతవార్త** రాష్టంలోని ప్రజల ఆరోగ్యమే లక్ష్యంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి జగనన్న ఆరోగ్య సురక్షపథకాన్ని ప్రవేశపెట్టినట్లు రాపూరు మండల వైసిపి కన్వీనర్ పాపక్కు దయాకర్ రెడ్డి తెలిపారు. శనివారం రాపూరు మండలంలోని బోజ్జనపల్లి గ్రామంలో సర్పంచ్ ఏటూరు నాగభూషణం రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన జగనన్నఆరోగ్య సురక్ష కార్యక్రమంలో దయాకర్ రెడ్డి ముఖ్య అతిధిగా పాల్గోని వైద్య పరిక్షలు నిర్వహించుకున్న వారికిజగనన్న ఆరోగ్య సురక్ష కిట్లను ఆందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్టంలో ప్రజలు ఆరోగ్యంగా వుండాలన్న లక్ష్యంతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి జగనన్న ఆరోగ్య సురక్ష ద్వారా వైద్య సిబ్బందినిప్రతి ఇంటికి పంపి ఆ కుటుంబంలోని వారికి 7 రకాల వైద్య పరిక్షలను నిర్వహిస్తున్నారన్నారు. వీరిలో వైద్య సేవలు అవసరమైన వారిని గుర్తించి వారికి జగనన్న ఆరోగ్య సురక్షలో నిపుణులైన వైద్యులు వైద్య సేవలు అందిసున్నట్లు తెలిపారు. ఇంకా మెరుగైన సేవలు అవసమైన వారిని గుర్తించి వారికి జిల్లా ఆసుపత్రిలలో చికిత్స అందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఏటూరు నాగభూషణం రెడ్డి, మండల జెసిఎస్ కన్వీనర్ దందోలు లక్ష్మీ నారాయణరెడ్డి, నాయకులు కేతా అనీల్ రెడ్డి, మహేష్ రెడ్డి, గ్రామ నాయకులు పుట్టంరెడ్డి క్రిష్ణా రెడ్డి, టి. పోలయ్య, పోట్లేళ్లవెంకటేశ్వర్లు, యంపీడీఓ అప్పాజీ, యంఇఒ 2 జిలానీ భాషా, చిన్నపిల్లల వైద్యుడు డాక్టర్ చందన్ రెడ్డి, కంటి వైద్య నిపుణులు డాక్టర్ జి,ఆర్ నర్మదా దేవి, వేపినాపి పిహెచ్‌సి వైద్యులు డాక్టర్ వి.వి. సూర్యధర్మేంద్ర, డాక్టర్అంజలీ, డాక్టర్ సుదర్శనం, ఆరోగ్య కార్యకర్త విజయ లక్ష్మీ, హెల్త్ సూపర్ వైజర్ లింగమూర్తి, తదితరులున్నారు.

## రాపూరులో పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవాన రక్తదానం

**రాపూరు, అక్టోబరు28ప్రభాతవార్త** పోలీసు అమర వీరుల సంస్మరణ దినోత్సవ దినం సందర్భంగా రాపూరు సర్కిల్ కార్యలయంలో శనినారంరక్తదాన శిభిరం నిర్వహించారు. ఈ సందర్భంగా రాపూరు సిఐ మద్దిశెట్టి సుబ్రమణ్యం మాట్లాడుతూ జిల్లా ఏస్పీ ఆదేశాల మేరకు, ఆత్మకూరు డిఏస్పీ పర్యవేక్షణలో ఈ రక్తదాన శిభిరం సర్కిల్ పరిధిలోని రాపూరు, కండలేరు డ్యాం, సైదాపురం, పోదలకూరు పోలీస్ స్టేషన్‌ల పరిధిలో ఆసక్తి కలిగిన వారి నుండి రక్తదాన శిభిరం నిర్వహిస్తున్నట్లుతెలిపారు. ఈ సందర్బంగా రాపూరు ప్రభుత్వ సామాజిక ఆరోగ్య కేంద్రం ఇన్‌చార్జ్ డాక్టర్ సరస్వతి పర్యవేక్షణలో54 మంది యువకులు స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. రక్తదానానికి ముందుకు వచ్చిన యువకులకు కావలసిన సౌకర్యాలను రాపూరు ఎస్ఐ మాల్యాద్రీ, ఎఎస్ఐ వెంకటేశ్వర్లు ఏర్పాటు చేశారు.

## ఘనంగా వాల్మీకి జయంతి వేడుకలు



**సీతారామపురం అక్టోబర్ 28 ప్రభాతవార్త** స్దానిక సీతారామపురంలోని తహసిల్దారు కార్యాలయంలో వాల్మీకి జయంతి వేడుకలను తహసిల్దారు ఎంవికె సుధాకర్‌రావు ఘనంగా నిర్వహించారు. ముందుగా వాల్మీకి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వాల్మీకి మహర్షి చూపిన అడుగజాడలలో ప్రతి ఒక్కరు నడపాలని తెలిపారు. అనంతరం సీతారామపురంలోని వాల్మీకి పెద్దలను గౌరవించారు. మండలంలోని మారంరెడ్డిపల్లి పబ్బులేటిపల్లి సచివాలయాలను తనీకి చేసి హాజరమూమెంట్, రిజిష్టర్ , సిబ్బంది యొక్క విధినిర్వహణ రిజిష్టర్‌లను పరిశీలించారు. ప్రతి ఒక్క సచివాలయ సిబ్బంది పని వేళలో సచివాలయంలో అందుబాటులో ఉండాలని బయోమెట్రిక్ , హాజరు, ఖచ్చితంగా వేయాలని సాయింత్రం మూడు గంటల నుండి 5 గంటల వరకు అందరు అందుబాటులో ఉండి స్పందన కార్యక్రమం నిర్వహించి వచ్చిన అర్జీలు సత్వరమే పరిష్కరించాలని అన్నారు. ఈకార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, వాలింటరీలు తదితరులు పాల్గోన్నారు.

## చంద్రబాబుకోసం మాలకొండలో పూజలు

**వలేటివారిపాలెం అక్టోబరు 28, ప్రభాతవార్త** మండలంలోని శ్రీ మాల్యాద్రి లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శనివారం ఒంగోలు మాజీ ఎమ్మెల్యే దామచర్ల జనార్దనరావు తన సతీమణి నాగసత్యలతతో కలిసి స్వామివారిని సందర్శించారు. ఆలయ పూజారులు గౌరిశంకర్ మరియు నరసింహాచార్యులు వీరిచే ప్రత్యేక పూజకార్యక్రమాలు నిర్వహించారు. మాజీ ముఖ్యమంత్రి తెదేపా అధినేత చంద్రబాబునాయుడు జైలునుండి త్వరలో విడుదలకావాలని కోరుతూ స్వామివారికి పూజాకార్యక్రమాలు నిర్వహించినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో దామచర్ల ముఖ్యఅనుచరులు సోమినేని రవీంద్ర, తెదేపా నేతలు గుత్తా రవీ ంద్ర, జీఎంఆర్ మాధవ తదితరులు పాల్గొన్నారు. అనంతరం వారు ఉప్పలపాడులో సేదతీర్చుకొని బయలుదేరారు.

## ఈ క్రాపు రైతుల జాబితా విడుదల

**వలేటివారిపాలెం అక్టోబరు 28, ప్రభాతవార్త** మండలంలోని శామీరపాలెంలో ఈ క్రాపు నమోదు చేసుకొన్న రైతుల వివరాలను ప్రకటించారు. ఏవో హేమంత్ భరత్‌కుమార్ నేతృత్వంలో వ్యవసాయ సహాయకులు సురేష్ ఈ జాబితాను శనివారం నోటీస్ బోర్డులో ప్రదర్శించారు. ఖరీష్ సీజన్‌లో వేసిన పంటలు ,సర్వే నంబర్లు, విస్తీర్ణం, పంటసాగువిధానం తదితర వివరాలను ఇందులో పొందుపర్చారు. ఈ గ్రామాన్ని స్పూర్తిగా తీసుకొని అందరూ నమోదు చేయాలని ఏవో సూచించారు. ఈ వివరాలు ఆదారంగానే భవిష్యత్‌లో పంటఅమ్మకాలు, పంటలభీమా, నష్టపరిహారం తదితర సౌకర్యాలు అమలవుతాయని భరత్‌కుమార్ తెలిపారు.

## సమాదుల తోటలో పిచ్చిమొక్కల తొలగింపు



**బిట్రగుంట, అక్టోబర్28, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన బోగోలు మేజర్ పంచాయతీలోని తాళ్ళూరురోడ్‌లో వున్న క్రైస్తవ సమాదుల తోటలో శనివారం క్రైస్తవుల వినతిమేరకు కాంద్ర యువనేస్తం వ్యవస్తాపక అద్యక్షుడు కాంద్ర సతీష్‌నాయుడు జెసిపిద్వార పిచ్చి మొక్కల్ని తొలగించారు త్వరలో సమాదుల పండుగ నేపద్యంలో కోరిన మీదట దాత సహకారాన్ని అందించడాన్ని వారు అభినందించారు.

దాక్యుమెంట్ పోయినవి: అస్తాటి రాజమ్మ, తండ్రి అస్తాటి బుచ్చయ గారి స్వయార్జితం తేది 19-4-1995. దాక్యుమెంట్ నెంబర్ 3696/1995 రూగా రిజిస్టర్ కాబడి నెల్లూరు మున్సిపల్ కార్పొరేషన్ లో చేరిన కనపర్తి పాడు గ్రామములోని సర్వేనెంబర్ 119/1 , 121/1, లో వసుధ లేఅవుట్ లోని మహాలక్ష్మి నగర్ 33 అంకనముల గల భూమి పత్రాలు 19-10-2023 తేదిన ఉదయం. నెల్లూరు అయ్యప్ప గుడి సర్కిల్ లో జిరాక్స్ కోసం వెళ్లి నా దగ్గర నుండి మిస్ అయినవి కావున నా పత్రములు ఎవరికైనా చిక్కి ఉన్న దయచేసి దగ్గరలో ఉన్న పోలీస్ స్టేషన్లో. గాని లేదా. పై భూమిని కొనుగోలు దారులు కె.ప్రకాష్ రావు తండ్రి కెసుబ్బరామయ్య మొబైల్ నెంబర్ 9885613419 వారికి తెలియజేయవలసిందిగా కోరుకుంటున్నాము

## జెండాదిబ్బలో వేడుకగా గంధమహోత్సవం



**సంగం అక్టోబర్ 28 ప్రభాతవార్త** సంగం మండలం జెండాదిబ్బ గ్రామంలో వేడుకగా మేళతాళలతో గంధ మహోత్సవం నిర్వహించారు. గురువు హజరత్ ఖ్వాజా అబుల్ ఖైర్‌షాహ్ మొహ్మద్ ఖాదర్‌బాషా అజీజ్ ఖాదరి చిష్టి ఆధ్వర్యంలో శిష్యబృందంతో గౌస్ ఆజాంగంధ మహోత్సవం వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సూపిమతగురువులు ,భక్తులు, పెద్దఎత్తు పాల్గొన్నారు. సహపంక్తి భోజనం కార్యక్రమాన్ని నిర్వహించారు. పెద్దఎత్తున బాణా సంచిని కాల్చారు. కార్యక్రమంలో భక్తి గీతాలాపన నిర్వహించారు.

## ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ లక్ష్యంగా జగనన్న ఆరోగ్య సురక్ష




**కోవూరు, అక్టోబర్28 ప్రభాతవార్త :** రాష్ట్రంలోని ప్రజలు ఆరోగ్యవంతంగా జీవించాలనే ప్రధాన ఆశయంతో ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఈ జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని రాష్ట్ర వ్యవసాయ సలహా మండలి సభ్యులు నిరంజన్‌బాబురెడ్డి అన్నారు. కోవూరులోని 3వ సచివాలయం ప్రాంతంలో వశిష్ట ఆంగ్ల మాధ్యమ పాఠశాలలో శనివారం ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి విద్య, వైద్యంపై ప్రత్యేక దృష్టి సారించి ప్రజలకు చేరువయ్యేలా అనేక పథకాలను ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. గతంలో ఏ ప్రభుత్వం కూడా ఇటువంటి మంచి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టిన దాఖలాలు లేవన్నారు. ప్రజలకు చేరువయ్యే పథకాలను అందించిన ప్రభుత్వానికి ప్రజలు సహకరిచాల్సిన అవసరం ఉందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో సైతం వైఎస్సార్ హెల్త్ క్లినిక్‌లను ఏర్పాటు చేసి ప్రజల ముంగిటికే వైద్యసేవలు అందించిన ఘనత ముఖ్యమంత్రికే దక్కిందన్నారు. ఇటువంటి అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్న ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డిని, నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో పయనింపజేస్తున్న ప్రసన్నకుమార్‌రెడ్డి మరలా గెలిపించాలని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. ఏఎంసీ చైర్మన్ రాధాకృష్ణారెడ్డి మాట్లాడుతూ భారతదేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా ప్రజలకు చేరువయ్యే పథకాలు ప్రవేశపెట్టిన ఘనత ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికే దక్కిందన్నారు. ఇటువంటి మంచి పనులు చేసే ప్రభుత్వాన్ని ప్రజలు గుర్తు పెట్టుకుని రానున్న ఎన్నికల్లో మరలా అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఒక్క రూపాయి ఖర్చు లేకుండా కార్పొరేట్ స్థాయి వైద్య సేవలను ఈ సురక్ష శిబిరంలో అందజేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ టి. పార్వతి, వైస్ ఎంపీపీ నరసింహులురెడ్డి, జడ్పీటీసీ సభ్యురాలు శ్రీలత, ఎంపీటీసీ సభ్యులు రాజగోపాల్, సచివాలయ కన్వీనర్ ప్రసాద్, కోఆప్షన్ సభ్యులు జుబేర్, జిల్లా చేనేత విభాగం అధ్యక్షుడు సుధాకర్, ఉప సర్పంచ్ మైనుద్దీన్, మండల ప్రచార విభాగం అధ్యక్షుడు అనూప్‌రెడ్డి, వెంకటరమణారెడ్డి, వేమారెడ్డి శివకుమార్‌రెడ్డి, కె. ప్రసాద్, వైద్యులు, గ్రామ సచివాలయ ఉద్యోగులు, వలంటీర్లు ఉన్నారు.

## ముత్తుకూరు రోడ్డు కూడలి అభివృద్ధికి ప్రణాళికలు

### కమిషనర్ వికాస్ మర్మత్




**నెల్లూరు కార్పొరేషన్, అక్టోబర్28, ప్రభాతవార్త** నెల్లూరు నగరపాలక సంస్థ పరిధిలోని ముత్తుకూరు రోడ్డు కూడలిలో వివిద అభివృద్ధి పనులకు నూతన ప్రణాళికలను రూపొందించాలని కమిషనర్ వికాస్ మర్మత్ అధికారులకు ఆదేశించారు. స్థానిక ప్రాంతంలో శనివారం ఉదయం ఇంజనీరింగ్, టౌన్ ప్లానింగ్, శానిటేషన్ విభాగం అధికారులతో కలిసి కమిషన్ పరిశీలించారు. కూడలిలో ట్రాఫిక్ నియంత్రణ జరిగేలా చర్యలు తీసు కోవాలని, వాహనదారుల ప్రయాణానికి ఉన్న ఆవరోధాలను వెంటన తొలగించాలని ఆదేశించారు. కూడలిలో మార్గాలను నిర్ధేశించే సూచికలతో పాటు డివైడర్లను ఏర్పాటు చేసి పచ్చదనాన్ని పెంపొందించాలని సూ చించారు. అనంతరం స్థానిక కెఎ.విఆర్ పెట్రోల్ కూడలి సమీపంలో ఖాళీ స్థలంలో ఉన్న మట్టిని తొల గించి, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని శానిటేషన్ సిబ్బందిని కమిషనర్ ఆదేశం చారు. ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ విభాగం ఈఈ సంజయ్, టౌన్ ప్లానింగ్ విభాగం సిపి దేవీ కుమారి, శానిటేషన్ విభాగం డాక్టర్ వెంకట రమణ, హార్టికల్చరల్ అధికారి ప్రదీప్‌కుమార్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్య సురక్షతో కంటి ఆపరేషన్లు

**నెల్లూరు అక్టోబర్ 28, ప్రభాతవార్త-వైద్యం** ఇటీవల నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాలలో స్క్రీనింగు పరీక్ష ద్వారా గుర్తించిన వారందరికీ కంటి ఆపరేషన్లు ఉచితంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశామని జిల్లా వైద్య ఆరోగ్యశాఖాదికారి డాక్టర్ ఎం పెంచలయ్య పేర్కొన్నారు. శనివారం నగరంలోని సం తపేటలో ఉన్న డీఎంహెచ్ఓ కార్యాలయంలో పెంచలయ్య అక్టోబర్‌లో జరిగిన కంటి శిబిరాలపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పెంచలయ్య మాట్లాడుతూ అక్టోబర్ నెలలో కంటి స్క్రీనింగు పరీక్షల్లో భాగంగా జిల్లావ్యాప్తంగా 5111 మందికి కాటరాక్ట్ శస్త్రచికిత్సలు అవసరమని నిర్ధారించడం జరిగిం దన్నారు. వారిని మండలాల వారీగా ఆరోగ్యశ్రీ ఆసుపత్రులు, యన్‌జీఓ ఆసుపత్రులు, ప్రభుత్వ ఆసు పత్రులకు పంపించి వచ్చే రెండు నెలలు నవంబర్, డిసెంబర్‌ల్లో వారికి కంటి శస్త్రచికిత్సలను చేయిం చేందుకు ప్రణాళిక సిద్ధం చేశామని పెంచలయ్య వెల్లడించారు. నిర్వహించనున్న శస్త్రచికిత్స కార్యక్రమాల్లో జిల్లా కోఆర్డినేటర్ ఆఫ్ హాస్పిటల్స్ సర్వీసెస్, జిల్లా అంధత్వ నివారణ సంస్థ, ప్రోగ్రాం మేనేజర్ పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## నారాయణలో వరల్డ్ స్ట్రోక్ డే సందర్భంగా ప్రత్యేక ప్యాకేజీ

**నెల్లూరు అక్టోబర్ 28, ప్రభాతవార్త-వైద్యం** నారాయణ ఆసుపత్రిలో వరల్డ్‌డేని పురస్కరించుకుని ఒక ప్రత్యేక ప్యాకేజీని ప్రారంభించినట్లు ఆ ఆసుపత్రి మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ బి హరిప్రసాద్‌రెడ్డి పేర్కొన్నారు. శనివారం నారాయణ ఆసుపత్రిలో వరల్డ్ స్ట్రోక్ డే సందర్భంగా అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా న్యూరాలజీ విభాగాధిపతి డాక్టర్ ఎన్ఎస్ సంపత్‌కుమార్ మాట్లాడుతూ మెదడులోని కొంత భాగానికి రక్తం సరఫరా కాకుండా అంతరాయం ఏర్పడినప్పుడు, ఆ భాగానికి ఆక్సిజన్, పోషక పదార్థాలు అందకపోవడం వలన ఆ భాగములోని మెదడు కణాలు నిర్జీవమవడం వలన తత్సంబంధ శరీరభాగాలు పనిచేయకపోవడాన్నే స్ట్రోక్ అంటారని, గుండెపోటు, బ్రెయిన్ స్ట్రోక్ కూడా ఒక అత్యవసర వైద్య స్థితి, స్ట్రోక్ లక్షణాలను సకాలంలో ముందుగా గుర్తించి సరైన చికిత్స లభిస్తే వ్యాధి తీవ్రత తగ్గుతుందని, ఇతర దుష్పరిణామాలు ఉండవన్నారు. పని ఒత్తిడి అధికంగా ఉండవన్నారు. షుగరు, బీపి సమస్యలతో బాధపడేవారు, 50 ఏళ్ళు పైబడినవారు ముందస్తు పరీక్షలు చేయించుకోవడం మంచిదన్నారు. అలాగే పొగాకు, మద్యం లాంటి అలవాట్లకు దూరంగా ఉండాలని, మానసిక ఒత్తిడి తగ్గించుకోవాలన్నారు. ప్రతిరోజూ ప్రతిఒక్కరు వ్యాయామం తప్పనిసరిగా చేయాలని వారు సూచించారు. ఈ స్ట్రోక్ ప్యాకేజీలో ఉచిత న్యూరాలజీ కన్సల్టేషన్‌తోపాటు, ఎమ్మారై స్క్రీనింగు 3 టెస్లా 750, కరోటిడ్ డాప్లర్, లిపిడ్ ప్రొఫైల్, ఫాస్టింగ్ ప్లాస్మా, గ్లూకోజ్, ఇసిజి లాంటి రూ.5వేలు ఖర్చుతో కూడుకున్న పరీక్షలను కేవలం రూ.1999లోకే అందించడం జరుగుతుందన్నారు. ఈ ప్యాకేజీ ఈనెల 29 నుంచి నవంబరు 28వ తారీఖు వరకు అందుబాటులో ఉంటుదన్నారు. న్యూరాలజీస్టు సూచించిన వారిని ఆసుపత్రిలో అడ్మిట్ చేసుకుని ఆరోగ్యశ్రీ, ఈహెచ్ఎస్, ఇన్సూరెన్స్ ద్వారా ఉచిత చికిత్సలు అందిస్తామని తెలిపారు. అక్టోబర్ 29న నగరంలోని గాంధీబొమ్మ నుంచి ఆర్టీసీ వరకు సుమారు 500మందితో ప్రత్యేక వాక్ నిర్వహించనున్నామన్నారు. ఈ అవగాహన సదస్సులో మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ శ్రీనివాసులరెడ్డి, అడినల్ మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ ఆర్ హరీష్, డాక్టర్ అనూష, అకడమిక్ డీన్ డాక్టర్ నరసింహారెడ్డి, ఆపరేషన్స్ హెడ్ రామారావు, హాస్పిటల్ ఏజీఎం ఏసి శేఖర్‌రెడిడ, నారాయణ డెంటల్, ఫార్మసి, ఫిజియోథెరపి, నర్సింగ్ కళాశాలల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## పౌష్టికాహార కేకును కట్ చేసిన ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి



**బుచ్చి అక్టోబర్ 28 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెం షాదిమంజిల్‌లో 5,6 వార్డులలో నగరవైస్ చైర్‌పర్సన్ షేక్.షాహుల్, కౌన్సిలర్ రహమత్ ఆధ్వర్యంలో జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమంలో కోవూరు శాసన సభ్యులు నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఐసిడిఎస్ ప్రాజక్టు వారు ఏర్పాటు చేసిన పౌష్టికాహార స్టాల్స్ వద్ద బాలామృతం కేకును ఆయన చైర్‌పర్సన్ మోర్ల సుప్రజతో కలిసి కట్ చేశారు. చిన్నారికి తినిపించారు. చిన్నారికి అక్షింతలు వేసి దీవించారు.

**ఈనెల 31 న బెజవాడగోపాల్‌రెడ్డిపార్కు ప్రారంభం** ఈనెల 31 సాయింత్రం నాలుగు గంటలకు బుచ్చిరెడ్డిపాళెంలో 85 కోట్ల రూపాయాలతో మంజూరు అయిన సంగం వద్ద నుండి బుచ్చి వరకు పైప్‌లైనుకు, బెజవాడ గోపాల్‌రెడ్డి ఆదునికరణ పూర్తి అయిన సందర్భంగా పార్కు నిర్మాణం ప్రారంభించనున్నట్లు ఆయన తెలిపారు. ఈకార్యక్రమంలో తహసిల్దారు సుదీర్, ఎంపిడిఒ పెంచలశ్యామ్, వైస్ చైర్‌పర్సన్ కోటంరెడ్డి లలితారెడ్డి, కౌన్సిలర్ రహమత్‌భాషా, షేక్ షకిలాబేగం, పఠాన్‌నస్రీన్, షేక్ ఇర్షాద్, రాచూరు సత్యనారాయణ, కంఠా అనంతమ్మ, మోర్ల జయంతి, చీర్ల ప్రసాద్‌యాదవ్, టౌన్ అధ్యక్షులు టంగుటూరు మల్లికార్జునరెడ్డి, మండలపార్టీ అధ్యక్షులు చెర్లో సతీష్‌రెడ్డి, కమీషనర్ చంద్రశేఖర్‌రెడ్డి, మైనార్టీనాయకులు షేక్ అల్లాబక్ష, పఠాన్ మహబూబాషా ( చాంద్ ), డాక్టర్ అల్లాబక్షు, కోటంరెడ్డి శ్రీకాంత్‌రెడ్డి, రమేష్‌రెడ్డి, కౌన్సిలర్ బిట్రగుంట ప్రమీలమ్మ, రాచూరు సత్యనారాయణ, రామచంద్రాపురం నాయకులు పెంచలయ్య, అంగన్‌వాడీ సూపర్‌వైజర్ శకుంతలమ్మ, అంగన్‌వాడీ కార్యకర్తలు రాజాకుమారి, జ్యోతి, పద్మలత, ఇస్కపాళెం నాయకులు కోడూరు మధుసూదన్‌రెడ్డి, బట్టా విల్సన్, బట్టా ప్రవల్లీక ,పలువురు వైసిపినాయకులు, సచివాలయం సిబ్బంది, వాలింటర్లు పాల్గొన్నారు.

## రామాయణం మహాగ్రంధాన్ని అందించిన వాల్మీకి మహర్షి చిరస్మరణీయులు




నెల్లూరు టౌన్, అక్టోబర్ 28, ప్రభాతవార్త రామాయణం వంటి మహాగ్రంధాన్ని మనకు అందించిన వాల్మీకి మహర్షి చిరస్మరణీయులని, వీరి జీవితాన్ని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని జిల్లా రెవెన్యూ అధికారి ఎస్.లవన్న పేర్కొన్నారు. శనివారం నెల్లూరు నగరంలోని దర్గామిట్ట, కొండయ్యపాలెం గేటు సమీపంలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ భవన్లో బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మహర్షి వాల్మీకి జయంతి కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా మహర్షి వాల్మీకి చిత్రపటానికి జిల్లా రెవెన్యూ అధికారి లవన్న, జిల్లా బీసీ వెల్ఫేర్ అధికారి వెంకటయ్య, వాల్మీకి సంక్షేమ సంఘం ప్రతినిధులు, వివిధ బీసీ సంఘాల ప్రతినిధులు పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారి లవన్న మాట్లాడుతూ రామాయణం వంటి మహాగ్రంధాన్ని మనకు అందించిన వాల్మీకి మహర్షి చిరస్మరణీయులన్నారు. మనం చేసే కార్యక్రమాలు మనం సంపాదించిన సంపద మన భార్య, బిడ్డలకు చెందుతుందని, మనం చేసే పాప పుణ్యాలు మనం అనుభవించాలన్న సత్యాన్ని గ్రహించిన వాల్మీకి మహనీయులు కావడం జరిగిందన్నారు. కృషి చేసే మనుషులు ఋషులౌతారు, మహా పురుషులౌతారు అనుటకు వీరి చరిత్ర చక్కని తార్కాణం అని, వీరి జీవితాన్ని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలన్నారు. జిల్లా బీసీ వెల్ఫేర్ అధికారి వెంకటయ్య మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా శనివారం నాడు మహర్షి వాల్మీకి జయంతి ఉత్సవాలను ఘనంగా జరుపుకున్నట్లు తెలిపారు. రామాయణం వంటి మహాగ్రంధాన్ని మనకు అందించిన వాల్మీకి మహర్షి, రామాయణాన్ని గుర్తించుకున్నంత కాలం వాల్మీకి చిరస్థాయిగా ప్రజల మనస్సుల్లో నిలిచిపోతారన్నారు. వాల్మీకి సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు ఎన్.వెంకటేశ్వర్లు, ప్రతినిధి చల్లా వెంకట సుబ్బయ్య, వివిధ బీసీ సంఘాల ప్రతి నిధులు ఆది శేషయ్య, కోటి సింగ్, వెంకట శేషయ్య, ఎం.నిర్మల తదితరులు పాల్గొని వాల్మీకి చరిత్రను, అతని గొప్పదనాన్ని వివరిస్తూ ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ బీసీ వెల్ఫేర్ అధికారి శివలీల, ఆంధ్రప్రదేశ్ బీసీ హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్స్ అసోసియేషన్ శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా అధ్యక్షులు డాక్టర్ ఆవుల నరసింహ, కార్యదర్శి సాల్మన్ రాజు, ప్రియ, ఉపాధ్యక్షులు వి.అశోక్‌కుమార్, కోశాధికారి శివకుమార్, గౌరవ అధ్యక్షులు టి.నరసింహులు, నెల్లూరు, కందుకూరు, కావలి, ఆత్మకూరు బీసీ సహాయ సంక్షేమ అధికారులు ప్రసన్న, తేజవతి, సుధాకర్, శ్రీదేవి, బీసీ సంక్షేమ శాఖ హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్స్ మస్తానయ్య, గౌస్ భాషా, సురేష్‌బాబు, తదితర హాస్టల్ వెల్ఫేర్ అధికారులు, వివిధ బీసీ సంఘాల నాయకులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబునాయుడు త్వరగ విడుదల కావాలని పూజలు



**జలదంకి, అక్టోబర్28, ప్రభాతవార్త**రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి తెలుగుదేశంపార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడు త్వరగ విడుదల కావాలని కోరుతు శనివారం జలదంకి మండలం కమ్మవారిపాళెం రామాలయంలో పూజలు నిర్వహించారు. ఉదయగిరి మాజీ ఎం.ఎల్.ఎ బొల్లినేని రామారావు ఈకార్యక్ర మానకి హాజరై స్వామివారికి కొబ్బరికాయ కొట్టి ఆశ్రీరామచంద్రుడ్ని వేడుకున్నారు. అనంతరం నాయకులు కార్యకర్తలు, గ్రామస్తులు 101 టెంకాయలు కొట్టి మొక్కు తీర్చుకున్నారు. అనంతరం జరిగిన బాబుతోనేనులో బొల్లినేని ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి తీరుపై విరుచుకు పడ్డారు. ఏతప్పు చేయని చంద్రబాబు నాయుడ్ని అక్రమంగ అరెస్ట్ చేయించి మొత్తం రాష్ట్రాన్ని గోడుమనిపిస్తున్నాడన్నాడని దుయ్యబట్టారు. ఏనాడు బయటకురాని మానాయకుడి సతీమణి ఈరోజు జనానలోకి వచ్చి తమ ఆవేదనను వెళ్ళబుచ్చుకుంటున్న తీరుచూసి అందరు కంటతడిపెడుతున్నారని ఆవేదన వ్యక్తంచేశాడు. ఇది ముమ్మాటికి రాజకీయ కక్షతప్ప మరొకటి కాదని స్పష్టంచేశారు. భువనేస్వరి ప్రజలమధ్యకు వచ్చి అక్రమఅరెస్ట్‌పై వివరిస్తుంటే దానిని ఎద్దేవచేస్తున్న వై.సి.పి నేతల తీరును తూర్పారబట్టారు. జగన్‌మోహన్‌రెడ్డి జైల్లో వుంటే వారి తల్లి, చెల్లి బయటకు రాలేదా అని ప్రశ్నించారు. ఇంతటి రాక్షసపాలన రాష్ట్రంలో మునుపెన్నడు లేదని ప్రజలు అన్నీ గమనిస్తూనే వున్నారు, రాబోయే ఎన్నికల్లో జగన్‌కు బుద్దిచెప్పేందుకు సిద్దంగ వున్నారని తెలిపారు. అంతకుముందు గ్రామ పొలిమేర్లలో ఆయనకు ఘన స్వాగతం లభించింది. మండల నాయకులు కార్యకర్తలు ఎదురేగి పూలవర్షం మద్య బొల్లినేని నాయకత్వం వర్దిల్లాలి వంటి నినాదాలతో ఆలయం వద్దకు తీసుకువచ్చారు. మాజీ ఎ.ఎం సి డైరెక్టర్ పచ్చా పెంచల్‌నాయుడు ఆధ్వర్యంలో జరిగిన ఈకార్యక్రమంలో ఉదయగిరి నియోజకవర్గ పార్టీ పరిశీలకుడు వికాస్ హరికృష్ణ మండలపార్టీ అధ్యక్షుడు పులిగుంట మధు మోహన్‌రెడ్డి, సీనియర్‌నాయకుడు వంటేరు జయచంద్రారెడ్డి, పూనూరు భాస్కర్‌రెడ్డి, కంచర్ల వినోద్‌నాయుడు, పచ్చా తిరుమలరెడ్డి, మందపల్లి మాల్యాద్రి, ఏగూరి రఘు, అప్పలనాయుడు, తదితరులు పాల్గొన్నారు.

## దేవాదాయశాఖ ఇఒ నవీన్‌కుమార్ మృతి



**సంగం అక్టోబర్ 28 ప్రభాతవార్త** మండలకేంద్రమైన సంగంకి చెందిన దేవాదాయశాఖ ఇఒ నవీన్‌కుమార్ మృతి చెందారు. నవీన్‌కుమార్ నెల్లూరులోని నవాబుపేట ఆలయం ఇఒగా పనిచేస్తున్నారు. ఇటీవల ఆయనకు సిద్దీపురం వద్ద రోడ్డు ప్రమాదం జరిగింది. ఆయన తలకు తీవ్రమైన గాయం కావడంతో ఆయనను చెన్నైకి తరలించారు. అక్కడ వైద్యం పొందుతున్నారు. మరలా నెల్లూరుకి తీసు కొని వచ్చారు. అక్కడ చికిత్స పొందుతు మృతి చెందారు. విషయం తెలిసి ఆయన మిత్రబృందం కన్నీటి పర్యంతమైయ్యారు. దేవాదాయశాఖ అధికారులు తమ ప్రగాఢసానుభూతిని తెలియజేశారు.

## మాలకొండ ఆదాయం రూ.8.9లక్షలు

**వలేటివారిపాలెం అక్టోబరు 28, ప్రభాతవార్త** మండలంలోని మాలకొండ నందలి శ్రీమాల్యాద్రి లక్ష్మీనరసింహ స్వామివారిని శనివారం పలువురు భక్తులు దర్శించు కున్నారు. తద్వారా స్వామివారికి రూ.8,92,825లు మేర ఆదాయం సమకూరింది. ఆలయ ప్రధాన అర్చకులు గౌరీశంకర్, నరసింహాచార్యులు భక్తులకు తీర్థప్రసాదాలు అందచేశారు. చంద్రగ్రహణం సందర్భంగా సాయంకాలం 4 గం॥లకు స్వామివారి దర్శనాన్ని నిలుపుదల చేశారు. అయినా భక్తులు గణనీయంగానే హాజరైనారు. భక్తుల సందర్శనతో స్వామివారికి అష్టోత్తర పూజల వలన రూ.8,350లు, కుంకుమార్చన పూజల ద్వారా రూ.26,240లు, తలనీలాలు టిక్కెట్లు వలన రూ.41,900లు, వాహనపూజల వలన రూ.6,080లు, ప్రత్యేక దర్శనం రూ.2,74,300లు, స్థలపురాణం పుస్తకముల అమ్మకం వలన రూ.800లు, రూముల అద్దెలు రూ.33,960లుకవర్లు అమ్మకం వలన రూ.6,000లు, అన్నదానం నిమిత్తం రూ.2,64,234లు లడ్డుప్రసాదం అమ్మకాల వలన రూ.1,95,245 లు, విరాళాలు వలన రూ.24,716లు చొప్పున స్వామి వారికి భక్తులు సమర్పించారు. ఆలయ ఏసీ కె.బి శ్రీనివాసరావు భక్తులకు దర్శన ఏర్పాట్లును పర్యవేక్షించారు.

## ప్రజలతో చలగాటం ఆడుతున్న కార్పోరేటు వైద్యశాలలు



### ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి

**బుచ్చి అక్టోబర్ 28 ప్రభాతవార్త** కార్పోరేటు హాస్పటల్స్ ప్రజల జీవితాలతో చెలగాటం ఆడుతున్నాయని కోవూరు శాసనసభ్యులు నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి విమర్శించారు. బుచ్చిరెడ్డిపాళెంలోని 5,6 వార్డులలో జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో పాల్గొన్న సందర్భంగా ఆయన మాట్లాడుతు కార్పోరేటు వైద్య శాలలు ప్రజల జీవితాలతో చలగాటం ఆడుతున్నాయని గ్రహించి ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వ వైద్యశాలలన్ని అభివృద్ధి చేస్తున్నారని అందులో భాగంగా జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం అని ఆయన తెలిపారు. ప్రజలందరు అవగాహనతో ఇటువంటి కార్యక్రమాలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ సందర్భంగా ఆయన ప్రజలకు ఉచితంగా మందులు పంపిణి చేశారు. ఈకార్యక్రమంలో తహసిల్దారు సుదీర్, ఎంపిడిఒ పెంచలశ్యామ్, వైస్ చైర్‌పర్సన్ కోటంరెడ్డి లలితారెడ్డి, కౌన్సిలర్ రహమత్ భాషా, షేక్ షకిలాబేగం, పఠాన్‌నస్రీన్, షేక్ ఇర్షాద్, రాచూరు సత్యనారాయణ, కంఠా అనంతమ్మ, మోర్ల జయంతి, చీర్ల ప్రసాద్‌యాదవ్, మోర్ల మురళీ, మోర్ల భరత్ టౌన్ అధ్యక్షులు టంగుటూరు మల్లికార్జునరెడ్డి, మండలపార్టీ అధ్యక్షులు చెర్లో సతీష్‌రెడ్డి, కమీషనర్ చంద్రశేఖర్‌రెడ్డి, మైనార్టీనాయకులు షేక్ అల్లాబక్ష, పఠాన్ మహబూబాషా ( చాంద్ ), డాక్టర్ అల్లాబక్షు, కోటంరెడ్డి శ్రీకాంత్‌రెడ్డి, రమేష్‌రెడ్డి, కౌన్సిలర్ బిట్రగుంట ప్రమీలమ్మ, రాచూరు సత్యనారాయణ, రామచంద్రాపురం నాయకులు పెంచలయ్య, కౌన్సిలర్ శ్రీదేవి, అంగన్‌వాడీ సూపర్‌వైజర్ శకుంతలమ్మ, అంగన్‌వాడీ కార్యకర్తలు రాజాకుమారి, జ్యోతి, పద్మలత ,ఇస్కపాళెం నాయకులు కోడూరు మదుసూదన్‌రెడ్డి, బట్టా విల్సన్, బట్టా ప్రవల్లీక ,పలువురు వైసిపి నాయకులు, సచివాలయం సిబ్బంది, వాలింటర్లు పాల్గొన్నారు.

## మాడభూషి శేషాచారి విగ్రహావిష్కరణ సంతోషంగా ఉంది



**అల్లూరు, అక్టోబరు 28 ప్రభాతవార్త** అల్లూరులోని రామకృష్ణా విద్యాసంస్థల వ్యవస్థాపకులు మాడభూషి శేషాచారి కాంస్య విగ్రహాన్ని రామకృష్ణా విద్యాసంస్థల యాజమాన్యం, మాడభూషి కుటుంబ సభ్యులు కళాశాల ఆవరణలో ఇటీవల ఆవిష్కరించడం సంతోషంగా వుందని రామకృష్ణా విద్యాసంస్థల విశ్రాంత అధ్యాపకులు కొప్పు శ్రీనివాసులు తెలిపారు. అల్లూరు మండలంలో వంద సంవత్సరాల క్రితం ఎటువంటి విద్యావనరులు లేని బ్రిటీష్ కాలంలో స్థానికంగా విద్యావనరులు కల్పించాలని ఆయన ఆలోచనలు అమలు చేస్తూ రామకృష్ణా మిడిల్ స్కూల్ స్థాపనకు కృషి చేశారని తెలిపారు. అప్పటి భూస్వాములుగా వున్న అల్లంపాటి రామిరెడ్డి, నూతలపాటి కృష్ణారెడ్డి సహకారాలతో అంచెలంచెలుగా రామకృష్ణా విద్యాసంస్థలు నేటికి పిజి స్థాయికి ఎదిగాయన్నారు. నేడు ఒక మహావృక్షంగా రామకృష్ణా విద్యాసంస్థలు ఎదిగి లక్షలాది మంది ఉన్నత శిఖరాలకు చేరుకున్నారని తెలిపారు. రామకృష్ణా విద్యాసంస్థలలో నేను అధ్యాపకునిగా పనిచేయడం సంతోషంగా వుందని తెలిపారు. మాడభూషి శేషాచారిని ఎన్నటికీ మరువలేమని కొనియాడారు. రామకృష్ణా విద్యాసంస్థల యాజమాన్యానికి, మాడభూషి కుటుంబానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## స్కూళ్లను ఆకస్మిన తనిఖీ చేసిన ఎమ్ఈవో



ఉదయగిరి, అక్టోబర్28, ప్రభాతవార్త ఉదయగిరి మండలపరిధిలోని వెంగలరావు నగర్‌లోని జడ్పి హైస్కూల్‌ను ఎంఈవో షేక్.మస్తాన్‌వలీ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన నాడు-నేడు పథకం కింద చేపట్టిన పలు కార్యక్రమాలను పరిశీలించి కాంట్రాక్టర్లకు పలు సూచనలు చేశారు. అనంతరం హెచ్‌ఎం మేడంతో కలిసి మధ్యాహ్నభోజనాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో కలిసి భోజనం చేసిన ఆయన భోజనం ఎలా ఉందని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం గండిపాలెం గ్రామంలోని ఏపి రెసిడెన్సియల్ స్కూల్‌ను గుంటుపల్లి మాలకొండయ్య చౌదరి హైస్కూల్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా స్కూల్ రికార్డులను పరిశీలించిన ఆయన సిబ్బందికి తగు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఏపి రెసిడెన్సియల్ స్కూల్ హెచ్ఎం పుష్పరాజ్, వెంగలరావునగర్ హెచ్ఎం నూర్‌జహాన్ పాల్గొన్నారు.

## దొరువుల పాలెంలో జగనన్న ఆరోగ్య సురక్ష



**ముత్తుకూరు, అక్టోబర్28, ప్రభాతవార్త** మండలంలోని దొరువులపాలెం పంచాయతీలో జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపును శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో లక్ష్మణ్‌కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వం పేదలకు వైద్యం అందించేందుకు ఈ జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టారని ఆయా గ్రామాల్లో అధికారులతో పాటు వైద్య సిబ్బంది దగ్గరుండి వైద్యశిబిరానికి వచ్చిన వారికి పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందించడం జరిగిందన్నారు. కార్పొరేటు ఆసుపత్రులకు వెళ్లి డబ్బులు పొగొట్టుకోకుండా జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ముందుగా నూతన ఎంపీడీవో బాధ్యతలు స్వీకరించిన లక్ష్మణ్‌కుమార్‌ను ఎంపీపీ గండవరం సుగుణ, సర్పంచ్, పంచాయతీ కార్యదర్శి ప్రసాద్, స్థానిక నాయకులు, స్థానిక నాయకులు చంద్రారెడ్డి, అనంతరాజు వేణుగోపాల్, విక్రంరెడ్డి ఆయనను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఈపూరు కార్యదర్శి నాగేంద్ర, ఈశ్వరయ్య, అంగన్వాడీలు, గృహసారథులు, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.